జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :308 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 13 జూలై 2025







# గుడివాడలో ఉద్రిక్తత..

**భారీగా మోహరించిన పోలీసు బలగాలు..**





విజయవాడ: గుడివాడలో ఉదయం నుంచి ఉద్రిక్తత కొనసాగుతోంది. మరోవైపు వైసీపీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిరసనల మధ్యే కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మీటింగ్ జరిగే ప్రాంతానికి వెళ్తున్న జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక వాహనాన్ని నాగవరపు పాడు జంక్షన్ వద్ద టీడీపీ మహిళ కార్యకర్తలు అడ్డుకున్నారు. తాను మీటింగ్ జరిగే ప్రాంతానికి వెళ్లి తీరాలంటూ ఆమె భీష్మించుకుంది. దీంతో పోలీసులకు కలుగజేసుకుని ఆమె వాహనాన్ని అక్కడ నుంచి పంపించేశారు. ఈ సమావేశానికి పేర్ని నాని వస్తారంటూ వైసీపీ శ్రేణులు ప్రచారం చేస్తున్నాయి. ఒకవేళ పేర్ని నాని వస్తే అడ్డుకొని తీరుతామంటూ టీడీపీ కార్యకర్తలు చెబుతున్నారు. పోలీసులకు ఇరు పార్టీల నేతలకు నచ్చజెబుతున్నారు.గుడివాడ నియోజకవర్గం లింగవరంలో వైసీపీ నేత కొడాలి నానికి సంబంధించిన కన్వెన్షన్ సెంటర్‌లో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ.. కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి కొడాలి నాని, జిల్లా వైసీపీ నాయకులు హాజరుకాలేదు. దీంతో స్థానికుల నేతృత్వంలోనే సమావేశాన్ని నిర్వహించారు. అయితే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూడా అదే సమయంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దీంతో నాగవరప్పాడు సెంటర్‌కు టీడీపీ శ్రేణులు భారీగా తరలివచ్చాయి.

## ఎపిలో ప్రాథమిక హక్కులకు భంగం

**అణచివేత చర్యలపై జగన్ ఆగ్రహం**



అమరావతి: ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని, సమాధానం నుంచి కోరుకునే అవకాశం ఉండాలని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఎపిలో ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. ఎపిలో జరుగుతున్న అణచివేతలపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారంటూ జగన్ ట్వీట్ చేశారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు నిరంకుశ పాలనలో అడ్డగోలుగా అణచివేయపడుతోందని, పోలీసులతో అధికార దుర్వినియోగం చేయిస్తూ, అసమ్మతి గళాలను నులిమేస్తున్నారని మండిపడ్డారు. గుంటూరు మిర్చియార్డులో.. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్తే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్టు చేశారని, పల్నాడులో పోలీస్ వేధింపులకు ఆత్మహత్య చేసుకున్నఎమ్మెల్యే నాగమల్లేశ్వరరావు కుటు-ంబాన్ని పరామర్శించడానికి వెళ్తే 5 కేసులు 131 మందికి నోటీ-సులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని, బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్తే ఇష్టం వచ్చినట్టు-గా వైఎస్ఆర్ సిపి కేడర్ ను అక్రమంగా ఇరికిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాన్ని బెదిరించి, అణచివేయాలని చూస్తోందని, ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవటం సరికాదు అని జగన్ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు.



2లో..

## న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి

న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్

నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్



2లో..

## కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు


కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు

వీటినిఅభినందించలేకపోతున్న బిఆర్ఎస్

పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

## సిట్ విచారణకు విజయసాయి డుమ్మా

**మరోమారు హాజరవుతానంటూ సమాచారం**



అమరావతి: మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి శనివారం సిట్ విచారణకు హాజరుకాలేదు. అయితే తాను విచారణకు రాలేనని సిట్ అధికారులకు ముందే సమాచారం ఇచ్చారు. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటం వలన రాలేకపోతున్నట్లు- విజయసాయి సమాచారం పంపారు. తాను రేపో మాపో విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఒకసారి సిట్ ముందు విజయసాయి విచారణకు హాజరయ్యారు. అయితే ఈరోజు సిట్ ముందుకు విజయసాయి రావాల్సి ఉండగా.. అంతుముందే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనే విధంగా భగవద్గీతకు సంబంధించి ఓ శ్లోకాన్ని ఆయన పోస్టు చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయిని తొలిసారి సిట్ అధికారులు ప్రశ్నించారు. గత విచారణలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను మాజీ ఎంపీ వెల్లడించారు. ఈ క్రమంలో ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం జైలులో ఉన్నారు.



2లో..

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి

## బిసి రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌ది



2లో..

బిఆర్ఎస్ ఎంత తక్కువగా మాట్లాడితే అంతమంచిది

మంత్రి కోమటిరెడ్డి హితవు

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా ఉండాలని కోరారు. నల్లగొండ జిల్లా దండంపల్లి లో రూ. 8 కోట్ల వ్యయంతో ఆటోమేటెడ్ టె-స్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన

## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం రేవంత్

2లో..



## కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

**మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**

సిద్దిపేట: కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కావాలనే పదేపదే కాళేశ్వరం కూలిపోయిందని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించకుండా పక్కన పెట్టారని అన్నారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయని అన్నారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.





2లో..

## శ్రీశైలం దారిలో భారీగా ట్రాఫిక్ జామ్

12 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

# నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

**హైదరాబాద్:** తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు- అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు- చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు- చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ-వి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.



## శ్రీశైలం దారిలో భారీగా ట్రాఫిక్ జామ్



12 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

హైదరాబాద్: వారాంతపు వరుస సెలవులు రావడం.. దానికి తోడు శ్రీశైలం డ్యాం గేట్లు- ఎత్తడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు, సందర్శకుల తాకిడి ఎక్కువైంది. దీంతో హైదరాబాద్, శ్రీశైలం రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు చీమల బారులు తీరినట్లుగా రోడ్డుపై నిలిచిపోయాయి. శనివారం శ్రీశైలం వెళ్లే దారిలో దోమలపెంట నుంచి సున్నిపెంట వరకు 12 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. 3 గంటలకు పైగా వాహనాలన్నీ రోడ్లపై నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నల్లమల అడవి మార్గంలో రోడ్లపై కిలోమీటర్ల మేర వేల వాహనాలు నిలిచిపోవడంతో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీశైలానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గేట్లను ఎత్తడంతో డ్యాం సందర్శకులకు ఆకర్శనీయంగా కనువిందు చేస్తోంది. నల్లమల ప్రకృతి అందాలు, డ్యాంను చూడటంతో పాటు- శ్రీశైల ఆలయ దర్శనం కోసం భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వేల వాహనాలు రోడ్లపైన బారులు తీరాయి. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు మరింత సమయం పట్టనుందని పోలీసులు తెలిపారు. శ్రీశైలం జలాశయానికి ఇన్ ఎ÷-లో తగ్గడంతో శనివారం మూడు గేట్లను మూసేశారు అధికారులు. ప్రస్తుతం ఒక గేటు- ద్వారా 4,497 క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్ కు చేరుతోంది. సుంకేసుల, జూరాల నుంచి 1,37,635 క్యూసెక్కుల ఇనో వస్తుంది. జూలై నెలలోని శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి..

డ్యామ్ పూర్తి స్థాయిలో నిండింది.

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి



భద్రాచలం: భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఉదయానికి నీటిమట్టం 40.5 అడుగులకు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు శబరి నది ఉధృతి వల్ల గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. రెండు రోజుల క్రితం 23 అడుగులు ఉన్న గోదావరి ప్రవాహం.. నేడు 40.5 అడుగులకు చేరింది. దీంతో స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు- వరదనీటిలో మునిగిపోయాయి. దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. సీత వాగు వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ వారి విగ్రహం వరద నీటిలో మునిగిపోయింది. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

## కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు



హైదరాబాద్: కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల

శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది



హైదరాబాద్: న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు.మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ- తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

# తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర

తిరుపతి: టీటీడీలో వెయ్యి మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వైకాపా నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుబట్టారు. వెయ్యిమంది అన్యమతస్థులు ఉన్నారని అనడం శుద్ధ అబద్ధమని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యల వెనుక తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. టిటిడి లెక్కల ప్రకారమే 20 మంది ఉన్నారని తెలిపారు.శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో ఉన్న వెయ్యి మంది అన్యమత ఉద్యోగస్తులను తొలగించాలని బండి సంజయ్ హెచ్చరించారని.. పూర్వ అధ్యక్షుడిగా బండి సంజయ్ వ్యాఖ్యలను తాను ఆక్షేపిస్తున్నట్లు తెలిపారు. బండి సంజయ్ కామెంట్స్ శ్రీవారి ఆలయంపై



దాడిలా ఉందని మండిపడ్డారు. దర్శనానికి వచ్చి దర్శనం చేసుకుని పోకుండా.. ఇంత పెద్ద బండ టీటీడీపై వేయటం సబబుగా లేదన్నారు. టీటీడీలో 22 మంది అన్యమత ఉద్యోగులను గుర్తించామని ఆరు నెలల క్రితం టీటీడీ బోర్డు ప్రకటించిందని.. కానీ ఇప్పుడు బండి సంజయ్ మాత్రం వెయ్యి మందికి పైగా ఉన్నారని చెబుతున్నారని భూమన అన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన వద్ద ఆధారాలు ఉంటే తెలపాలని భూమన సవాల్ చేశారు. దాదాపు 20 శాతం మంది అన్యమత ఉద్యోగులు టీటీడీలో ఉన్నట్లు బండి సంజయ్ వ్యాఖ్యల సారాంశమని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. బండి సంజయ్ హెచ్చరిక చేసి 24 గంటలు అయ్యిందని.. ఇప్పటి దాకా టీ-టీ-డీ చైర్మన్, ఈఓ, ప్రభుత్వం, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ కానీ దీన్ని ఖండించలేదన్నారు. వీరంతా బండి సంజయ్‌కి లొంగిపోయారా? ఆయన చెప్పింది నిజమని సమర్థిస్తున్నారా అని నిలదీశారు. కేంద్ర మంత్రి ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. పాలక మండలిని, టీటీడీ ఉద్యోగులను తీవ్రంగా అవమాన పరిచేలా బండి సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టిటిడిలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

**వీరిపై విచారణ కొనసాగుతోందన్న ఆనం**

**నిరుద్యోగ అర్చకస్వాములకు 3వేల నిరుద్యోగ భృతి**

**టిటిడి ఇవోతో సమావేశమైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

తిరుమల: టీటీడీలో అన్యమతస్థులు ఉండేది వాస్తవమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారన్న కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందన్నారు. అయితే ఎవరున్నా వారిని తొలగిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెస్టోలో ఉందని దేవాదాయశాఖ మంత్రి అన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాకుండా నిలిచిపోయాయన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.11 కోట్ల నిధులు మిగతా ఆలయాలకు రావాల్సి ఉందని తెలిపారు. వీటన్నింటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు, అధికారులు చెప్పారని మంత్రి వెల్లడించారు. తిరుమలలో టీటీడీ, దేవాదాయశాఖ సంయుక్త సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయని.. వాటిని చర్చించుకొని రండి అని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ చట్టం ప్రకారం 9 శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. గతంలో 5 శాతం ఉన్న



దానిని 9 శాతానికి పెంచామని తెలిపారు. విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలని కోరారు. టీటీడీ కాలేజీ, పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్‌లతో భర్తీ చేసేందుకు చర్చించినట్లు- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తొలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ మరియు పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

**తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన**

**మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు**



విశాఖపట్టణం: అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు-, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్దామని విలేకరులతో అన్నారు.

# డ్వాక్రా మహిళలకు గుడ్‌న్యూస్..

ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, రాయితీపై ఎలక్ట్రిక్ వాహనాలను అందిస్తోంది. మెప్మా సహకారంతో ర్యాపిడోతో అనుసంధానం చేసి, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే విజయవాడ, విశాఖపట్నంలో 400 మందికి పైగా లబ్ధి పొందారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్వాక్రా మహిళలకు ఈ-బైక్‌లు, ఈ-ఆటోలు అందజేస్తున్నారు. ఈ పథకం ద్వారా మహిళలు రోజుకు రూ.1000 నుంచి రూ.1500 వరకు సంపాదిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. మహిళలకు సబ్సిడీతో తక్కువ ధరకే ఎలక్ట్రిక్ వాహనాలు అందిస్తున్నారు. మెప్మాతో ర్యాపిడోను అనుసంధానం చేసి పథకాన్ని అమలు చేస్తున్నారు. బైక్‌లు, ఆటోలు నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం కొందరికి స్కూటీలు, మరికొందరికి ఆటోలు పంపిణీ చేసింది. ఈ పైలెట్ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రధాన నగరాల్లో నడుస్తోంది. ఉదాహరణకు తీసుకుంటే.. విజయవాడ, విశాఖపట్నంలో 400 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి మరింతమందిని ర్యాపిడో నెట్‌వర్క్‌లో చేర్చాలని భావిస్తున్నారు. మెప్మాతో ర్యాపిడో అనుసంధానం



చేయడంతో.. డ్వాక్రా మహిళలకు ర్యాపిడో యాప్ వాడకంపై శిక్షణ ఇస్తున్నారు.

డ్వాక్రా గ్రూప్ ద్వారా వాహనాలు తీసుకుంటే కనుక.. స్కూటీ, బైక్‌కు రూ.12 వేలు, ఆటో తీసుకుంటే రూ.30 వేల సబ్సిడీ ఇస్తారు. ర్యాపిడో ద్వారా అదనపు ఆదాయం వస్తుంది.. నెలకు 150 రైడ్స్ చేస్తే రూ.వెయ్యి, 300 రైడ్స్ చేస్తే రూ.2వేలు వ్యాలెట్‌లో జమ అవుతాయి. వీటితో పాటుగా పలు సదుపాయాలు, మంచి ఆదాయం పొందవచ్చు. ఈ పథకం ద్వారా రోజుకు రూ.1000 నుంచి రూ.1500 వరకు సంపాదిస్తున్నామంటున్నారు లబ్ధిదారులైన మహిళలు. ఈ ఉపాధి మా తమ కుటుంబాన్ని ఆదుకుంటుందని.. పిల్లల చదువులు, ఇతర ఇంటి అవసరాలకు ఆదాయంగా మారిందంటున్నారు. తమ స్వయం ఉపాధికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతోందని మహిళలు చెబుతున్నారు. వినియోగదారులు ఒక్క క్లిక్‌తో యాప్‌లో ర్యాపిడోలో బైక్, ఆటోలను బుక్ చేసుకుంటే చాలు నిమిషాల్లో వస్తున్నారు.. ప్రయాణికులను ఎక్కించుకుని వారి గమ్యస్థానాలకు చేర్చుతున్నారు. డ్వాక్రా గ్రూపు మహిళల్లో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి ఈ-బైక్‌లు, ఈ-ఆటోలు సమకూరుస్తున్నారు. వీరిని ర్యాపిడోతో అనుసంధానం చేశారు. ఈ నిర్ణయం ద్వారా మహిళల ఉపాధికి అవకాశం దొరికింది. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలుతో పాటు పలు చోట్ల ఈ-బైక్‌లు, ఈ-ఆటోలు సబ్సిడీపై అందజేశారు. అంతేకాదు సబ్సిడీతో పాటుగా ముద్ర, స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా రుణాలు అందించి వాహనాలు కొనుగోలు చేసే సౌకర్యం కూడా ఉంది.

## స్కూల్ విద్యార్థులకు 'గ్రీన్ పాస్‌పోర్ట్'..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో విద్యార్థులకు 'గ్రీన్ పాస్‌పోర్ట్' పేరుతో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించింది. విద్యార్థులు మొక్కలకు తల్లుల పేర్లు పెట్టి, వాటి ఎదుగుదలను నమోదు చేయాలి. శ్రీసత్యసాయి జిల్లాలో జరిగిన సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. లోకేష్ ఒక పేద కుటుంబంలోని నలుగురు పిల్లల చదువుకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డుకు ఎక్కింది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గురువారం (జులై 10న) రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ సమావేశం (మెగా పీటీఎం2) నిర్వహించింది. అయితే ఈ మెగా పీటీఎంలో భాగంగా ప్రభుత్వం విద్యార్థుల్లో మొక్కల పెంపకంపై అవగాహన పెంచేందుకు ఒక మంచి కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 'గ్రీన్ పాస్‌పోర్ట్' పేరుతో పుస్తకాలు ఇచ్చారు. 4వ తరగతి నుంచి ఆపై తరగతుల విద్యార్థులకు మొక్కలను అందించింది. విద్యార్థులు తమకు ఇచ్చిన మొక్కకు తల్లి పేరు పెట్టాలి. వీలైన చోట ఆ మొక్కను నాటాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి మొక్క ఎదుగుదల ఎలా ఉందో ఆ గ్రీన్ పాస్‌పోర్టులో రాయాలి. ఇలా రాస్తే విద్యార్థులకు గరిష్టంగా 5 పాయింట్లు వస్తాయి. ఉపాధ్యాయులు ఏడాదికి రెండుసార్లు ఈ పాస్‌పోర్టును చూసి సంతకం చేస్తారు.

'మొక్క ఎదుగుదలతో నా ప్రయాణం' అనే వాక్యంతో ఉన్న ఈ పాస్‌పోర్టు విద్యార్థులను ఎంతగానో ఆకర్షిస్తోంది. 'మొక్క ఎదుగుతున్న కొద్దీ విద్యార్థి కూడా ఎదుగుతున్నట్లుగా భావించాలి.. మొక్క పేరు, సాంకేతిక పేరు, నాటిన తేదీ, ప్రాంతం వంటి వివరాలను పాస్‌పోర్టులో నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మొక్కల పెంపకంపై ఆసక్తి కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఆ మొక్కలు నాటిన తర్వాత వివరాలు నమోదు చేయడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుంది' అంటున్నారు అధికారులు.

శ్రీసత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు జడ్పీ హైస్కూల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం వివరాలను గిన్నిస్ రికార్డు కోసం పంపుతున్నారు. దాదాపు 2.28 కోట్ల మంది ఈ మెగా హాజరయ్యారు. ఈ వివరాలను గిన్నిస్ రికార్డు వాళ్ళకు పంపడానికి పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేకంగా సాక్షులను నియమించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. పిల్లల చదువులో ఎదుగుదల ఎలా ఉందో తెలిపే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ఇచ్చారు. తల్లి పేరు మీద మొక్కలు నాటిన విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్టులు ఇచ్చారు.

# ముగ్గురు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారే...

ఆంధ్రప్రదేశ్: జనాభా పెరుగుదల తగ్గడంపై సీఎం చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన ఆయన, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని అన్నారు. ముగ్గురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారే నిజమైన దేశభక్తులని, జనాభా పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుందని తెలిపారు. ప్రత్యుత్పత్తి రేటు 2.1గా ఉంటేనే జనాభా స్థిరంగా ఉంటుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.



ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెరుగుదల తగ్గడం గురించి సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ జనాభా గురించి పలు సందర్భాలలో ప్రస్తావిస్తూ వస్తున్న చంద్రబాబు.. తాజాగా ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో తానే జనాభా నియంత్రణ గురించి మాట్లాడానన్న చంద్రబాబు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని అన్నారు. జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. "ఒకరు ఉంటే ముద్దు, ఇద్దరు ఉంటే ఫర్వాలేదు.. ముగ్గురు వద్దు గతంలో చెప్పా. ఇప్పుడేమంటున్నానంటే ముగ్గురు కంటే ఎక్కువ మంది ఉంటే పిల్లలు ఉన్నవారే నిజమైన దేశభక్తులు. సమాజాన్ని కాపాడే వ్యక్తులు. అలాంటి వారిని గౌరవిద్దాం." అంటూ కీలక వ్యాఖ్యలు చేసారు.

మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడు జనాభా అనేది ఆస్తిగా మారిపోయిందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు అధిక జనాభా ఉన్న దేశాలను చులకనగా చూసే పరిస్థితి ఉండేదని.. కానీ ఇప్పుడు జనాభా భారం కాదు ఆస్తి అని చంద్రబాబు అన్నారు. గురజాడ చెప్పిన విధంగా దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని గతంలో చట్టం తెచ్చామని.. కానీ ఇప్పుడు ఆ చట్టాన్ని కూడా మార్పులు చేసినట్లు గుర్తు చేశారు. ఏపీలో ప్రత్యుత్పత్తి రేటు 1.8గా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసిన చంద్రబాబు.. ప్రత్యుత్పత్తి రేటు 2.1గా ఉంటేనే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటుందన్నారు.

మరోవైపు జనాభా పెంచేందుకు ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. పిల్లలను కనేందుకు ప్రోత్సాహకాలు ఇస్తామని కూడా సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ జనాభా 2026 నాటికి 5.38 కోట్లకు, అలాగే 2051 నాటికి 5.41 కోట్లకు చేరుకుంటుందని అంచనా. జనాభా పెరుగుదల లేకపోతే యువత తగ్గిపోతారని.. వృద్ధుల సంఖ్య పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అలాగే జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనలు కూడా ఉన్నాయి. వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకుని పిల్లలను కనాలని చంద్రబాబు దంపతులకు సూచిస్తున్నారు. ఇందుకోసం అనేక చర్యలు తీసుకుంటున్నారు.

# అన్నదాత సుఖీభవ జాబితాలో పేరు లేదా..

ఆంధ్రప్రదేశ్:అన్నదాత సుఖీభవ పథకం తొలి విడుత నిధులను ఏపీ ప్రభుత్వం ఈ నెలలోనే విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అన్నదాత సుఖీభవ అర్హుల జాబితాను రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శిస్తున్నారు. ఆన్ లైన్‌లోనూ అన్నదాత సుఖీభవ పథకం స్టేటస్ చెక్ చేసుకునే అవకాశం కల్పించారు. అయితే అన్నదాత సుఖీభవ పథకం పొందే క్రమంలో ఎదురయ్యే కొన్ని సమస్యలు, వాటి పరిష్కారాలను ఇక్కడ చూద్దాం.

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం కిసాన్ యోజనతో కలిపి అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుంది. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ యోజన కింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.20000 అందించనుంది. ఇందులో భాగంగా జూలై నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం తొలి విడత నిధులు రూ.7000ను ప్రభుత్వం రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనుంది. అర్హులైన రైతుల వివరాలను ఇప్పటికే రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శిస్తున్నారు. అలాగే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్, అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోనూ ఆధార్ కార్డు ద్వారా అన్నదాత సుఖీభవ పథకం స్టేటస్ చెక్ చేసుకోవచ్చు.

అయితే అర్హత ఉన్నా కూడా అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితాలో పేరు లేని రైతుల కోసం ఏపీ ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఇలాంటి వారు జూలై 13వ తేదీ వరకూ సమీపం లోని రైతు సేవా కేంద్రాల ద్వారా అన్నదాత సుఖీభవ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. వారి పత్రాలను అధికారులు పరిశీలించి సరిచేస్తా రు. అర్హులైన వారికి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో గ్రీవెన్స్ ద్వారా సమస్యలను పరిష్కరిస్తారు మరోవైపు ఏపీ ప్రభు త్వం కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందిస్తున్న సంగతి తెలిసిందే.



ఎస్సీ, ఎస్టీ, బీసీ కౌలు రైతులు అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే కౌలు గుర్తింపుకార్డులు పొందాల్సి ఉంటుంది. అలాగే ఖరీఫ్‌లో ఈ - పంటలకో నమోదు చేయించుకోవాలి. దేవాదాయ భూములు సాగు చేస్తున్నవారు, డి- పట్టాదారులు, అసైన్డ్ భూములు కలిగినవారు, ఇనాం భూములు సాగుచేసేవారు కూడా పథకానికి అర్హులు. మరోవైపు కుటుంబంలో ఒకరికి మాత్రమే అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందిస్తారు. ఒకవేళ కుటుంబం నుంచి విడిగా ఉంటే గ్రామ, వార్డు సచివాలయంలో హౌస్ హోల్డ్ సర్వేలో వేరు చేయించుకోవాలని అధికారులు చెప్తున్నారు. ఆ తర్వాత రైతు సేవా కేంద్రంలోని గ్రీవెన్స్ మ్యాడ్యూల్‌లో దరఖాస్తు చేసుకుంటే అన్నదాత సుఖీభవ లబ్ధి చేకూరుతుంది.

ఇక వెబ్‌ల్యాండ్‌లో ఆధార్ నంబర్ తప్పుగా లింక్ చేసి ఉన్న రైతులు.. రెవెన్యూ సిబ్బందిని సంప్రదించడం ద్వారా సరైన ఆధార్ నంబర్ లింక్ చేసుకోవాలి. ఒక వేళ వెబ్ ల్యాండ్‌లో భూమికి ఆధార్ అనుసంధానం కాకపోయి ఉంటే.. సంబంధిత వీఆర్వో, ఎమ్మార్వో ద్వారా సరిచేయించుకోవాలి. రెవెన్యూ అధికారులను సంప్రదించి వెబ్ ల్యాండ్ రికార్డులతో తమ ఆధార్ కార్డును అనుసంధానం చేసుకుంటే అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి వర్తిస్తుందని అదికారులు చెప్తున్నారు. అలాగే ఇంకా ఏవైనా వివరాలు కావాలంటే ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ 155251 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు.

# టీటీడీలో ఆ ఉద్యోగుల్ని తొలగించాలి..

తిరుమల: టీటీడీలో ఆ ఉద్యోగులందర్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్. టీటీడీలో ఏకంగా వెయ్యిమందికిపైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని.. వారికిసనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి.. అన్యమతస్థులైన ఉద్యోగులందర్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తిరుమల శ్రీవారి సేవలో నిజమైన భక్తి ఉన్నవారు.. నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు వేదఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సనాతన ధర్మం కోసం ప్రజలు కలిసికట్టుగా ఉండాలని తిరుమల శ్రీవారిని ప్రార్థించినట్టు చెప్పారు.

టీటీడీలో ఉన్న వెయ్యిమందికి పైగా అన్యమతస్థులు నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నారని.. వారిపై చర్యలు తీసుకోవాల్సిందే అన్నారు బండి సంజయ్. టీటీడీ ఏ ఒక్కరి ఆస్తి కాదని.. హిందువులది మాత్రమేనన్నారు. ఇటీవల ఓ ఉద్యోగిని టీటీడీ తొలగించిందని.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, టీటీడీలోని అన్యమత ఉద్యోగస్థులందరినీ



గుర్తించి వెంటనే తొలగించాలన్నారు. అన్యమతస్థులపై సమగ్ర విచారణ జరిపి టీటీడీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఏపీ, తెలంగాణలో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని కోరారు. 'కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయం, ఇల్లెందు రామాలయాన్ని అభివృద్ధి చేసేందుకు టీటీడీ సహకారం అందించాలి' అన్నారు. ఇటీవల బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కూడా టీటీడీ అంశంపై స్పందించారు. టీటీడీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అవినీతికి, అవకతవకలకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని.. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తానని చెప్పారు.

టీటీడీ ఇటీవల అన్యమతం వ్యవహారంలో ఓ అధికారిని తొలగించింది.. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది. 'టీటీడీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఏ.రాజశేఖర్ బాబును ఆయన ప్రవర్తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేయడం జరిగింది. తిరుపతి జిల్లా పుత్తూరులోని స్వగ్రామంలో రాజశేఖర్ బాబు ప్రతీ ఆదివారం స్థానిక చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నారని సమాచారం . ఈ వ్యవహారంతో టీటీడీ ఉద్యోగిగా ఆయన సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగి అయివుండి భాధ్యతారహితంగా వ్యవహరించడం జరిగింది. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయన్ను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగింది' అంటూ టీటీడీ స్పందించింది.

# తిరుమల తరహాలోనే ఆ ఆలయంలో కూడా..

తిరుమల: తిరుమల తరహాలో ఒంటిమిట్ట రామా లయంలోనూ ఆర్జిత సేవలు ప్రారంభం కానున్నా యి. శ్రీరామ పట్టాభిషేకం, తెప్పోత్సవం వంటి ఉత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించను న్నారు. ప్రతి నెలా పునర్వసు నక్షత్రాన పుత్రకామేష్టి సేవ జరగనుంది. అంతేకాదు, భక్తులకు అన్నప్రసాదం కూడా అందిం చనున్నారు. మరిన్ని ఆలయాల్లోనూ ఈ సదుపాయం కల్పించేందుకు టీటీడీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ మార్పులు భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని అందించనున్నాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.



తిరుమల తరహాలో మరో ఆలయంలో కూడా ఆర్జిత సేవలు నిర్వహించనున్నారు. ఈ మేరకు టీటీడీ ఉత్తర్వులు ఇచ్చింది. కడప జిల్లాలో కొలువై ఉన్న ఒంటిమిట్ట కోదండ రామాలయంలో కూడా ఇకపై ఆర్జిత సేవలు ఉంటాయి. ఈ మేరకు అనుమతులిస్తూ టీటీడీ డిప్యూటీ ఈవో ఏ ప్రశాంతి ఉత్తర్వులు జారీ చేశారు. 'శ్రీరామ పట్టాభిషేకం క్రతువును శ్రావణ మాసంలో తదియ, చవితి, పంచమి, మాఘ మాసంలో మృగశిర, ఆరుద్ర, పునర్వసు నక్షత్రం సందర్భం గా ముహూర్తాన్ని ఖరారు చేసి శాస్త్రోక్తంగా నిర్వహించాలి. తెప్పోత్సవాన్ని వైశాఖ మాసంలో దశమి, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో చేపట్టాలి. జ్యేష్ఠ మాసంలో మూడు రోజులపాటు సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులకు జ్యేష్ఠాభిషేకం (స్నపన తిరుమం జనం) నిర్వహించాలి. ధనుర్మాసంలో అధ్యయ నోత్సవాల్లో భాగంగా రోజూ వేదపండితుల ద్వారా దివ్య ప్రబంధం పారాయణం చేయాలి. ప్రతినెలా పునర్వసు నక్షత్రం వేళ సంతాన భాగ్యం కోసం పుత్రకామేష్టి ఆర్జిత సేవను ప్రారంభించాలి' అని పేర్కొన్నారు.

జులై నెలలో ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు ఇలా ఉన్నాయి. 'జులై 10న పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30 గం.లకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం. జూలై నెలలో దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు. జులై13న శ్రవణా నక్షత్రంగా ఉ. 6.30 స్నపనం, ఉదయం. 10.గం.లకు కళ్యాణోత్సవం, సా.5. శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి వారికి గ్రామోత్సవం. జులై 24న పునర్వసు నక్షత్రం సందర్భంగా సా.3.30 గం.లకు స్నపనం, సా.5.గల. గ్రామోత్సవం. జులై 28న పుబ్బ నక్షత్రం సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి సా.3.30 గం.లకు స్నపనం, సా. 05.00 గం.లకు గ్రామోత్సవం. జులై 29న ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి సా. 3.30 గం.లకు స్నపనం, సా.5 గం.లకు ప్రాకారోత్సవం. ప్రతి శనివారం సా. 05 గం.లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారికి గ్రామోత్సవం' నిర్వహిస్తారని టీటీడీ తెలిపింది.

అంతేకాదు ఇటీవల ఒంటిమిట్ట కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరైన సందర్భంలో మరో కీలక ప్రకటన చేశారు. ఒంటిమిట్ట రామాలయంలో కూడా భక్తులకు తిరుమల తరహాలో అన్నప్రసాదం అందించాలని సూచించారు. ఈ అంశంపై టీటీడీ పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా స్పందించారు.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఒంటిమిట్ట ఆలయంలో కూడా అన్నప్రసాదం ప్రారంభిస్తామన్నారు.. ఈమేరకు ఆ దిశగా టీటీడీ కసరత్తు చేస్తోంది. తిరుమల, ఒంటిమిట్ట మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా మరికొన్ని ఆలయాల్లో కూడా తిరుమల తరహాలోనే అన్నప్రసాదం అమలు చేయాలని భావిస్తున్నారు.

# కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో గుట్టుగా..

విజయవాడ: గంజాయి, మత్తుపదార్థాల వినియోగం రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన సమస్యగా మారింది. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నా, స్మగ్లర్లు కొత్త మార్గాలను ఎంచుకుంటు న్నారు. తాజాగా విజయవాడ రైల్వే స్టేషన్‌లో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి చాక్లెట్లు తరలిస్తూ ఓ యువకుడు పోలీసులకు పట్టుబడ్డాడు. ఆపరేషన్ ఫ్లష్ అవుట్ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు చేస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మరోవైపు గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం ఈ గల్ పేరుతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి, కఠిన చర్యలు తీసుకుంటోంది.

రెండు తెలుగు రాష్ట్రాలను ప్రధానంగా పట్టిపీడిస్తున్న సమస్య గంజాయి, మత్తుపదార్థాల వినియోగం. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. యువతకు వీటిపై అవగాహన కల్పిస్తున్నాయి. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు రావడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని సాగు చేస్తున్న స్మగ్లర్లు, పట్టణ ప్రాంతాల్లోకి వాటికి రవాణా చేస్తూ యువత భవితను నాశనం చేస్తున్నారు. ఈ క్రమంలోనే గంజాయి స్మగ్లర్లు రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. పోలీసుల దృష్టిని మరల్చి గంజాయిని రాష్ట్రాలు దాటించే ప్రయత్నం చేస్తున్నా్రు. ఇందుకోసంకొత్త ఎత్తులు పన్నుతున్నారు. ఏకంగా ప్రజారవాణా వ్యవస్థనే తమ దందాకు వాడుకోవటం ఆందోళన రేకెత్తిస్తోంది.

విజయవాడ రైల్వేస్టేషన్‌లో పోలీసులు జరిపిన తనిఖీల్లో గంజాయి లభ్యం కావటం కలకలం రేపింది. విజయవాడ స్టేషన్‌లో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో రైల్వే పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు గంజాయి చాక్లెట్లు తీసుకెళ్తుండటాన్ని పోలీసులు గుర్తించారు. ఆ యువకుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఆపరేషన్ ఫ్లష్ అవుట్‌లో భాగంగా గంజాయి రవాణాపై నిఘా ఉంచినట్లు రైల్వే డీఎస్పీ రత్నరాజు తెలిపారు. అందులో భాగంగా బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నట్టు వివరించారు. ఈ క్రమంలోనే కోరమాండల్ రైలులో తనిఖీలు నిర్వహించామని.. గంజాయిని చాక్లెట్ ఉండలుగా మార్చి రవాణా చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఓ



యువకుణ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఒడిశా, పశ్చిమ బెంగాల్ నుంచి చెన్నైకి ఈ గంజాయి చాక్లెట్లు తరలిస్తున్నట్లు గుర్తించారు.

మరోవైపు ఇటీవల కూడా ఇలాంటి ఘటనే జరిగింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి చాక్లెట్లు తరలిస్తున్న సుభాష్ కుమార్ యాదవ్ అనే బిహార్ వ్యక్తిని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 445 గ్రాముల గంజాయిని చాక్లెట్ల రూపంలో తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈగల్ టీమ్ హెడ్ ఆకే రవికృష్ణ.. గంజాయి స్మగ్లర్‌ను అరెస్ట్ చేసి.. గంజాయి చాక్లెట్లను సీజ్ చేశారు. అయితే ఇది జరిగి వారం రోజులు కూడా గడవకముందే విజయవాడ రైల్వేస్టేషన్‌లో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో మరోసారి గంజాయి చాకెట్లు దొరకడం ప్రాధాన్యం సంతరించుకుంది.

మరోవైపు ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఇందుకోసం ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ పేరుతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు.గంజాయి సాగును గుర్తించేందుకు ఏపీ పోలీసులు డ్రోన్లను ఉపయోగిస్తు న్నారు. మల్టీ-స్పెక్ట్రల్ కెమెరాలతో ఉన్న డ్రోన్లు, సాటిలైట్ ఇమేజరీని ఉపయోగించి గంజాయి సాగును గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. అలాగే గంజాయి స్మగ్లర్ల మీద పీడీ యాక్ట్ ఉపయోగించటంతో పాటు వారి ఆస్తులను జప్తు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో గంజాయి సాగును నియంత్రించేందుకు ఆపరేషన్ పరివర్తన అనే కార్యక్రమం ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంత రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, ప్రోత్సహించడం చేస్తున్నారు.

ఉదయం న్యూస్



## ముదురాళ్ళపల్లెలో అత్యంత వైభవంగా శ్రీదేవి , భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం రమణీయం - కమనీయం.......

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముదురాళ్ళపల్లే గ్రామంలో పూజారి వెల్లాల సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యములో వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి నెల శ్రవణా నక్షత్రం సంధర్భంగా ఆలయములో కళ్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ పెద్దలు తెలిపారు.అనంతరం దేవాలయము చుట్టూ పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.పూజారి ఆదినారాయణ ఆధ్వర్యములో వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు జరిపి హారతులు ఇచ్చారు.భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో భగవంతుని వేడుకున్నారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పద్మావతి , ఉభయదాతలు తిప్పసాని జ్వాలా రెడ్డి సతీమణి వీరమ్మ కుమారుడు తిప్పసాని ఆనంద్ కుమార్ రెడ్డి సతీమణి తుషార , కుమారుడు లోహితాక్ష ఆదిత్య రెడ్డి , తిప్పసాని సుదర్శన్ రెడ్డి సతీమణి శోభారాణి కుటుంబ సభ్యులు , ఆలయ పెద్దలు , గ్రామ భక్తులు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

## రామకొండ గ్రామపంచాయతీ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల రామకొండ గ్రామపంచాయతీ నందు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తుగ్గలి మండల కమిటీ ఆదేశాల మేరకు ఆర్.ఎస్ పెండేకల్ గ్రామం నందు శనివారం రోజున తుగ్గలి మండల ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ మసాలా శీను,మైనారిటీ నాయకులు ఖాసిం వలి తదితరులు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంవత్సరం కాలం అమలు చేసిన పథకాలను ప్రతి ఇంటికి తిరిగి లబ్ధిదారులకు పథకాలు అందాయా లేదా అని వివరంగా తెలుసుకున్నారు.అర్హత కలిగిన లబ్ధిదారులకు ఏ పథకాలు అయితే ప్రజలకు అందలేదో మై టిడిపి యాప్ ద్వారా టిడిపి సెంట్రల్ ఆఫీసుకు పంపడం జరుగుతుందని వారు ప్రజలకు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని వారు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో రామకొండ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు,బోయ ప్రసాద్,హరిజన చెన్నకేశవులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన మైదుకూరు ఆకార పరపతి సంఘం అధ్యక్షుడు పాశం మారుతి

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి**



మైదుకూరు సిండికేట్ రైతు సేవ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పాశం మారుతి శనివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం మైదుకూరు సిండికేట్ రైతు సేవా సహకార పరపతి సంఘం చైర్మన్ గా తనను నియమించడం పట్ల సహకారం అందించిన మా ప్రియతమ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు ఇక్కడికి వచ్చామని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ను శాలువాతో, బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాశం మారుతి కుమార్ మాట్లాడుతూ మా ప్రియతమ నేత పుట్టా సుధాకర్ యాదవ్ గారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. అంతేకాకుండా తన ప్రాణం ఉన్నంతవరకు తాను తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని ఈ సందర్భంగా ఆయన శపథం చేశారు. అదేవిధంగా మైదుకూరు సిండికేట్ రైతు సేవా సహకార సంఘం పరిధిలో ఉన్న ఈ ప్రాంత రైతులందరికీ మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉండే రైతులకు మా బ్యాంకు ద్వారా ఎప్పుడు ఏమి కావాలన్నా నన్ను సంప్రదించాలని తక్షణమే మీ పనులన్నింటినీ చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. రైతుల కోసం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఏపీ రవీంద్ర రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ఘనపాల జగన్ మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు టిడిపి నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కలెక్టర్ తీరుపై నిరసన



**ఉదయం న్యూస్:అల్లూరి**

సీతారామరాజు జిల్లా పాడేరు జూలై 12 : అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తీరుపై గిరిజన నాయకుడు డాక్టర్ తేడాబారి సురేష్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి మీడియా ముందు ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలే తప్ప ప్రజల మనోభావాలు హక్కులు చట్టాలు ఉల్లంఘించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేసారు. కలెక్టర్ పాడేరు పాత బస్టాండ్ లో అంబేద్కర్ సాక్షిగా ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని అన్నారు.

పాడేరు శాసనసభ్యులు మత్యారాస విశ్వేశ్వరరాజు రోడ్డుపైన బైటయించి ధర్నా చేస్తుంటే అక్కడ చేరుకొని కలెక్టర్ మీతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటానని చెప్పి సమావేశాన్ని కూడా వాయిదా వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది పాడేరు ఐటీడీఏ పిఓలుగా పనిచేసిన వారు జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి కలెక్టర్ గా పదవి చేపట్టినవారు గిరిజనుల మనసులను దోచుకున్నారు తప్ప గిరిజనుల మనోభావాలకు దెబ్బతీయ లేదని

ప్రస్తుత కలెక్టర్ మాత్రం గిరిజన మనోభావాలు దెబ్బతీసే విదంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ప్రజల మనోభావాలను గెలుచుకోవాలి తప్ప గిరిజన ప్రాంత ఆస్తులను ప్రజాధనాన్ని దోచుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ప్రస్తుత కలెక్టర్ అబద్దాల కోరు లాగా కనబడుతున్నారని ఆరోపించారు.

పాడేరు లో 100 అడుగుల రోడ్డు విస్తరణ విషయంలో వర్తక సంఘం నాయకులతో కూటమి నాయకులతో మంతనాలు జరిపి నిలిపివేయడం సబబు కాదని హెచ్చరించారు. గిరిజనుల కోసం పనిచేయని ప్రస్తుత కలెక్టర్ పై వెంటనే చర్యలు తీసుకొని బదిలీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఆదివాసుల ప్రాణవాయువు అయినా పాడేరు ఐటిడిఏ కు శాశ్వత పి వో ను నియమించాలని. ప్రస్తుత డిప్యూటీ డైరెక్టర్ స్థానచలం అయినప్పటికి ఇక్కడే ఉంచడంపై అంతర్యమేమిటని ప్రశ్నించారు.

కలెక్టర్ కార్యాలయాల కన్నా ఐటిడిఏ లు గిరిజనులకు ముఖ్యమైనదని దానిని ప్రక్షాళన చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ తీరు బాగోలేకపోతే కింద స్థాయి అధికారులు ఎలా పనిచేస్తారని అన్నారు. తక్షణమే రోడ్డు విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేయాలని కోరారు. చలి ఉత్సవాలలో డొనేషన్ చేసిన సొమ్ము ప్రభుత్వం ఇచ్చిన సొమ్ము ఏమైందని ప్రశ్నించారు. యోగాంధ్ర పేరుతో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు విశాఖపట్నం తీసుకోని వెళ్లి తీవ్ర ఇబ్బందులు పెట్టారని ప్రభుత్వం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. గిరిజన విద్యా,వైద్యంపై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీవి కామారెడ్డి డిక్లరేషన్ ను కప్పిపెట్టే డ్రామాలు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఆర్డినెన్స్ ఆపి 42శాతం బి.సి.రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి.

కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బి.సి ముఖ్యమంత్రిని నియమించాలి. గట్టు యాదవ్ జిల్లా అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీవి కామారెడ్డి డిక్లరేషన్ ను కప్పిపెట్టే డ్రామాలు ఆడుతోందని బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఘాటుగా విమర్శించారు.

నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో వారు మాట్లాడుతూ

స్థానిక సంస్థల ఎన్నికలలో బి.సి ల ఓట్లు కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఆర్డినెన్స్ అంటూ మరోసారి మోసం చేస్తుందని ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు ఉంటే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి ఎందుకు పంపిందని ఎద్దేవా చేశారు.

50శాతం బి.సి జనాభా దాటితే తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ చేయాలని మీ లెక్కల ప్రకారం 42శాతం రిజర్వేషన్లు ఉన్నపుడు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని గట్టు యాదవ్ ప్రశ్నించారు.

రాజ్యాంగ సవరణ,పార్లమెంట్ ఆమోదం తర్వాతనే బి.సి. రిజర్వేషన్లు అమలు అవుతాయని తెలిసి కాంగ్రెస్ పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీని బద్నాం చేయడానికి కొత్త నాటకానికి తెరలేపిందని ఆరోపించారు.

కార్మిక,రైతు చట్టాలకు చట్టబద్ధత కలిపించినట్లుగానే బి.సి రిజర్వేషన్లు 42శాతానికి చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని గట్టు యాదవ్ డిమాండ్ చేశారు.

పలుస.రమేష్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం పైగా బి. సిలు పోటీచేస్తున్నారని వారు విధులు,నిధులు లేక ఉత్సవిగ్రహాలుగా మిగిల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా 90శాతము స్థానిక సంస్థలలో బి.సి,ఎస్.సి,ఎస్.టి,మైనార్టీ,దళితులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని వారికి సరైన విధులు,నిధులు,కార్యాలయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ నుండి తప్పించుకొని బి.సి ల ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుయుక్తులు,కుట్రలు పన్నుతోందని ఆరోపించారు.

రాజ్యాంగ సవరణ,పార్లమెంట్ ఆమోదంతో 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాల పట్ల బి.సి.నాయకులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,గొర్లకాపరుల జిల్లా మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు,వేణు యాదవ్,బొల్లెద్దుల.బాలరాజు,వృధ్వీనాథ్, కర్రేస్వామి,వడ్డే.ఈశ్వర్,కడుకుంట్ల.శ్రీను, జోహెబ్ హుస్సేన్,చిట్యాల.రాము,టి.నరేష్, గుంటి.కృష్ణ,వంశీ,మెంటేపల్లి.రామకృష్ణ,భగవంత్ యాదవ్,నవాయిగూడెం.రామకృష్ణ,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠంలో సుపరిపాలనలో తొలి అడుగు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మైదుకురు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో టిడిపి మండలాధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ సాంబశివారెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ పూజ శివయ్యలు శనివారం మండలంలోని సోమిరెడ్డి పల్లె గ్రామం తో పాటు , పోలేరమ్మ నగర్ లోని అన్ని కుటుంబాలకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులతో సకాలంలో అందుతున్నాయా లేక పెండింగ్ ఏమైనా ఉన్నాయా అనే విషయాలపై చర్చించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి సమస్యలపై నేరుగా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఒంటరి మహిళలు తమకు పెన్షన్ అందలేదని మరికొందరు అర్హులైన వారు తల్లికి వందనం తమకి జమ కాలేదని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విధంగా పాలన ఉంది అని ప్రజలను అడిగి అడగగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక పరిపాలన చాలా బాగుందని ప్రజలు తమ దృష్టికి తెచ్చినట్లు వారు పేర్కొన్నారు ముఖ్యంగా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి మా సమస్యలను ఏమున్నా తీసుకొని వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయా గ్రామాలలోని ప్రజలు కితాబ్ ఇచ్చినట్లు వారు తెలిపారు అంతేకాకుండా స్థానికంగా ఉన్న సమస్యలు ఏవైనా ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు నిర్మొహమాటంగా మీకున్న సమస్యలు మాకు చెబితే వాటిని మన ప్రియతమ నేత పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి వాటిని తక్షణమే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపా రు. అలాగే పోలేరమ్మ గుడి సమీపంలో ఉన్న మధ్యతరగతి చెందిన ప్రజలు చాలామంది పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని తెలపడంతో వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో సన్నపురి శ్రీనివాసులు రమణయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు. రేకులకుంట పంచాయితీలో:: మండలంలోని రేకులకుంట గ్రామపంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రేకులకుంట సుబ్బారావు మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ భూతప్ప నాయుడు లో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు .అందరికీ తల్లికి వందనం పథకం కింద డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ కొందరికి పడ్డాయి మరికొందరికి పడలేదని

తెలపడంతో వారందరికీ కూడా తల్లికి వందనం కింద డబ్బులు పడేలాగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అలాగే ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి వెంకటేష్ నాయుడు ,ఓ బిల్ల చంద్రబాబుయ్య, గుడికి ఓబుల నాయుడు, మోపురి గంగన్న ,పెద్దపోతు గంగులు ,బోడికే గంగి నాయుడు ,స్థూలం చెన్నయ్య ,బ్రహ్మనాయుడు, యమ్మని రాజారత్నం ,నరసయ్య ,మల్లేష్ తో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూకబ్జాలకు పాల్పడిన వారు ఎవరైనా కఠిన చర్యలు తప్పవు -

**బద్వేలు టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గంలో గత కొంతకాలంగా పేదల భూములపై దృష్టిసారించిన ముఠా%ౌ% ఫోర్జరీ పత్రాలతో అమాయకుల భూముల కబ్జాకు పాల్పడుతోంది. ఇటీవలి కాలంలో బద్వేల్ పోలీసులు వీరిని అరెస్ట్ చేయడం జరిగింది, ఈ ఘటన పై స్పందిస్తూ ఈ దోపిడీపై తాను మొదటినుంచే పోరాటం చేస్తున్నానని టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి పేర్కొన్నారు.తాను నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సమయంలోనే గత ప్రభుత్వ హయాంలో అనేక భూములు కబ్జా చేయబడ్డాయని వాటిని తిరిగి వారికి అందేలా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పేదల ఆస్తులను దోచుకుని దౌర్జన్యానికి పాల్పడిన వారిని ఎంతటి వారైనా... ఏ స్థాయి వారైనా కూటమి ప్రభుత్వం ఏ మాత్రం ఉపేక్షించదు అని రితేష్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ ఘటనపై పూర్తిస్థాయి పారదర్శక విచారణ జరిపి, నిందితులకు తగిన శిక్షలు విధించాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. బద్వేల్ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండేలా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని, ఇది మంచి పరిపాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## ప్రతిష్ఠించబోయే విగ్రహాలకు పూజా కార్యక్రమం

శ్రీ శ్రీ శ్రీ ఆషాడ యల్లమ్మ అంబాభవాని దేవాలయంలో ప్రతిష్ఠించబోయే విగ్రహాలకు పూజా కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప భక్తిశ్రద్ధలతో పాల్గొనడం జరిగింది.ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు, పట్టణంలోని 1వ వార్డు గంగమ్మ భావి వీధిలో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ఆషాడ యల్లమ్మ అంబాభవాని దేవాలయంలో ప్రతిష్ఠించబోయే విగ్రహాలకు శనివారం పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది.భక్తి, భావనలతో కూడిన ఈ పుణ్యకార్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు శ్రీ కామర్తి నాగేశప్ప గారు, పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లాతారెడ్డి గారు, పట్టణ ప్రధాన కార్యదర్శి కరే రాము గారు, 29వ వార్డు ఇంచార్జ్ పామయ్య గారు, పట్టణ బీసీ సెల్ కార్యదర్శి మాచాని రఘు గారు, యువ నాయకులు బీ. బసిరెడ్డి గారు, కడిమెట్ల నాగార్జున రెడ్డి గారు, వార్డు నాయకులు నరసింహులు గారు తదితరులు పాల్గొన్నారు.

## వాడు చెప్పుడు సరే" మనం వినుడు సరే.?ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూప**



సన్న బియ్యం లో 50% నూకలే సిఎం తీరు బస్తీమే సవాల్ తెల్లారితే పరార్, అమ్మ ఒడి వాహనానికి డీజిల్ పోయలేని దౌర్భాగ్యం

మహాలక్ష్మి పథకం అమలు చేయకపోతే మహిళా ఉద్యమమే,

జాగృతి అధినేత్రి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

షాద్ నగర్ పర్యటనలో రేవంత్ సర్కార్ పై ఫైర్,

కాకునూరులో మహాలక్ష్మి పథకం అమలు కోసం పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం. సోనియాగాంధీకి స్వయంగా పోస్ట్ కార్డు పంపించిన కవిత

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించండి.

పాలమూరు ప్రాజెక్టు పనులు 90% పూర్తి చేసిన కేసీఆర్

పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ ఇజ్జత్ తీస్తున్న రేవంత్ రెడ్డి.

కాకునూరు, వేములనర్వలో ఎమ్మెల్సీ కవితకు అభిమానుల భారీ స్వాగతంమహిళలు మహాలక్ష్మిలని ప్రతినెల 2500 ఇస్తానని ఇవ్వలే.. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తానని ఇవ్వలే, ఉచిత బస్సులను బస్సులు తగ్గించిండు.. విద్యార్థులకు స్కూటీలు కొనిస్తామని మోసం చేసిండు. సన్నబియ్యంలో 50% నూకలే, సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే అమ్మ ఒడి వాహనాలకు డీజిల్ పోయలేని దౌర్భాగ్య పరిస్థితి? పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టకుండా నిర్లక్ష్యంవిద్యార్థులకు స్కూటీ ఇస్తానని మోసం, పేదోడి గుడిసెను హైడ్రాతో కూల్చుతారు. పెద్దోడి ఇంటికి కాపలా ఉంటారు ఏమన్నా అంటే.. రాష్ట్ర అభివృద్ధికి పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ ఇజ్జత్ తీస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనకు అవసరమా వచ్చే స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించండి అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రజలకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కిశంపేట మండలం వేముల నర్వ, కాకునూరు గ్రామాల్లో కవిత పర్యటించారు. మండలంలోని కాకునూరు గ్రామంలో మహాలక్ష్మి పథకం అమలు కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి పోస్టు కార్డు ఉద్యమానికి ఈ సందర్భంగా శ్రీకారం చుట్టారు. కాకులూరు గ్రామంలో మహిళల చేత మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా ప్రతినెల రూ.2500 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారి చేత కార్డులను పోస్టు బాక్స్ లో వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో హామీలను ప్రజలకు ఇచ్చారని తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కారని విమర్శించారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు తక్కువ ఢిల్లీకి ఎక్కువని రాష్ట్ర పాలన వదిలేసి ఢిల్లీలో అధిష్టానం చుట్టూ తన కృషి కాపాడుకోవడానికి విమానాల్లో ఎక్కువగా తిరుగుతుంటారని కవిత ఎద్దేవా చేశారు.

వాడు చెప్పుడు సరే:వాడు చప్పుడు సరే మనం వినుడు సరే అన్నట్టు రేవంత్ రెడ్డి సర్కార్ పాలన మారిందని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు. గత ఎన్నికల సందర్భంగా మహిళలకు ప్రతినెల మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. ఒక కాకులూరు గ్రామంలోని 1100 మహిళలు ఉన్నారని ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలో వారికి కనీసం నెలకు 2500 రూపాయలు చొప్పున 5 కోట్ల రూపాయలు ఈ గ్రామానికి బకాయి ఉన్నాడని కవిత లెక్కలు వేసి మరియు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి కోసం ఒక లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ఆహామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి అమ్మకు అన్నం పెట్టని వాడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. పొద్దున లేస్తే కేసీఆర్ను రాజకీయంగా తిట్టడం తప్ప అభివృద్ధి చేతకాని రేవంత్ రెడ్డిని ఏమనాలని కవిత ప్రశ్నించారు.

సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే అమ్మ ఒడి వాహనానికి డీజిల్ పోయలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని మీడియాలో అమ్మఒడి వాహనాన్నీ నెట్టుకుంటూ వెళ్లిన వార్తలు పత్రికల్లో చదివానని విచారం వ్యక్తం చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య కలిశారు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



30 బీసీ సంఘాలతో పాటు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.
బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయం సమర్థిస్తూ 30 బిసి సంఘాలు ముఖ్యమంత్రిని అభినందించారు. ముఖ్యమంత్రితో బీసీ సంఘాలు దాదాపు గంటన్నర సేపు చర్చలు జరిపారు భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చలు విస్తృతంగా జరిపారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ. ఎవరైనా కేసులు వెయ్యకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తగా హైకోర్టులో సుప్రీంకోర్టులో కెవిఎట్, వేయాలని కోరారు అలాగే బీసీ సంఘాలు కూడా జాగ్రత్తలు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. బీసీల రిజర్వేషన్ కేసు గెలవడానికి బలమైన అవకాశాలు ఉన్నాయ.
చట్టపరమైన న్యాయపరమైన రాజ్యాంగపరంగా బలమైన ఆధారాలు ఉన్నాయని అన్నారు. అసెంబ్లీలో బీసీలు బిల్లు పాస్ అయింది జనాభా లెక్కలు ఉన్నాయి రాజ్యాంగంలోని 263 డి6 ప్రకారం రాజ్యాంగం రాష్ట్రాలకు బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం ఇచ్చింది అలాగే సుప్రీంకోర్టులు అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టిన సందర్భంగా 50% సీలింగ్ లు తొలగించింది ఈ ఆధారాలతో కేసు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, నీలం వెంకటేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు, జి అంజి, అనంతయ్య, రాజేందర్, యాస్.రవికుమార్ యాదవ్, ప్రభువు గౌడ్, లింగయ్య యాదవ్, భాస్కర్, ప్రజాపతి,అశోక్ ఆశీస్సుగౌడ్, స్వామి గౌడ్, శివకుమార్ అర్జున్ సింగ్, రాములు భాస్కర్, నిఖిల్ పటేల్, కౌశిక్ శివ, బలరాం,తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా ఆలయాలకు నిధులు కేటాయించండి:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించండి
ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించండి.
టీటీడీ బోర్డు ఛైర్మన్ నాయుడును కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
సానుకూలంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్.
అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ.
కరీంనగర్ లో టీటీడీ ఆధ్వర్యంలో భూమిపూజ చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్.నాయుడుని కోరారు. బండి సంజయ్ తిరుమలలో టీటీడీ ఛైర్మన్ నాయుడును కలిశారు. గతంలోనూ బండి సంజయ్ టీటీడీ ఛైర్మన్ ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మళ్లీ కరీంనగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్మాణ అంశాన్ని లేవనెత్తారు. భూమిపూజకే పరిమిత మయ్యారని, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని వివరించారు. కరీంనగర్ లో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని, వారి ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దీంతోపాటు హుజూరాబాద్
నియోజకవర్గంలోని పురాతన ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాల చరిత్రను బండి సంజయ్ వివరించారు. నిధుల్లేక ఈ చారిత్రక ఆలయాలు అభివృద్ధికి నోచు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీ ఆధ్వ ర్యంలో ఆయా ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. తక్షణమే టీటీడీ తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూ లంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్ నాయుడు అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రాయలసీమ బలిజ సంఘం నాయకులు సమతం రాము పై మైదుకూరు బలిజ సంఘం నేతల మండిపాటు..

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



దువ్వూరు మండలం తిరుమల డాబాను తొలగించిన ఘటనపై రాయలసీమ బలిజ సంఘం నాయకులు మైదుకూరు బలిజ సంఘం నేతలైన మైదుకూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఏపీ రవీంద్ర ,పట్టణ అధ్యక్షుడు దాసరి బాబులు మండిపడ్డారు. శనివారం వారు మాట్లాడుతూ సమతం రాము ఒక పార్టీకి వత్తాసు పలికినట్లుందని, సామాజిక వర్గాల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని వారి ఆగ్రహం వ్యక్తం చేశారు.
మైదుకూరు శాసనసభ్యులు పుట్టా
సుధాకర్ యాదవ్ యాదవులకు మాత్రమే చేస్తున్నారని బలిజలకు చేయడం లేదని మాట్లాడం సరికాదన్నారు.
బీసీ సామజిక వర్గానికి ఇవ్వాల్సిన పదవి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బలిజలకు ఇచ్చారు అంటే ఆయనలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూస్తారని వారు పేర్కొన్నారు. సమతము రాము కుల సంఘం వ్యక్తి కాబట్టి బలిజ సంఘంతో రావాలిగాని ఇతర పార్టీ సభ్యులతో రాకూడదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మైదుకూరులో బలిజలకు అన్యాయం జరిగితే కాపాడేందుకు మేమంతా ఉన్నామని వారు తెలిపారు.రాము వైయస్ జగన్ దగ్గర మెప్పు పొందేందుకు ఇలా చేస్తే సహించేది లేదని వారు మండిపడ్డారు.పట్టణ అధ్యక్షుడు "దాసరి బాబు "మాట్లాడుతూ .ఇడమడకలో డాబా నేషనల్ హైవేలో పర్మిషన్ లేకుండా ఉండడంతో కోర్ట్ ఆదేశాలతో అధికారులు తొలగించారన్నారు.మైదుకూరులో బలిజలకు సుధాకర్ యాదవ్ గారు మార్కెట్ యార్డ్ ఛైర్మన్, సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ ,హాస్పిటల్ డైరెక్టర్ లాంటి పదవులు ఇచ్చారనితెలిపారు.తిప్పిరెడ్డిపల్లె సంఘటన సమయానికి సుధాకర్ యాదవ్ గారు రాజకీయాల్లో రాలేదన్నారు.బలిజ సామాజిక వర్గానికి అండగా ఉండి వారికి అన్ని విధాలుగా సహకారం అందించే ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ గారిని మాట్లాడడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మండలం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ధనపాల జగన్ తో పాటు ఇతర నాయకులు కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# నా స్వంత ఇంటి కన్నా ఎక్కువ శ్రద్ధ చూపి పేదింటి కల నెరవేర్చిన

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



దేశం లోనే ఆదర్శం సిద్దిపేట కెసిఆర్ నగర్
ప్రతి ఇంటి ముందు పరిశుభ్రత పచ్చధనంగా ఉంచుకోవాలి.బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు మన అందరి పై ఉండాలి. సిద్దిపేట కెసిఆర్ నగర్ రెండు పడకల గదుల వద్ద బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు మన అందరి పై ఉండాలని, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూం ఇల్ల వద్ద బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సిద్దిపేట డబుల్ బెడ్ రూం ఇళ్లు దేశానికే ఆదర్శమని, నా స్వంత ఇల్లు కట్టుకుంటే ఎంత శ్రద్ద తో కట్టిస్తానొ అలానే కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూం ఇల్ల నిర్మాణం కు అంతే శ్రద్ద తో ఉన్నానని, దాదాపు 100కు పైగా ఇక్కడి వచ్చి ప్రతి ఇళ్లు ఎలా ఉండాలో చెప్పి పేదింటి కల నెరవేర్చన్నారు. సకల హంగులతో నిర్మాణం చేపట్టపని చెప్పారు ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు ఇచ్చామని. ప్రతి ఇంటి ముందు చెత్త ఉండొద్దని, ప్లాస్టిక్ వాడొద్దని సూచించారు.. బంగారు మైసమ్మ బోనాల ఘనంగా అద్భుతం గా నిర్వహించారని నిర్వహకులను అభినందించారు.

## ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నట్లు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఈ నెల 27న శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తామని.. ఆ తర్వాత 28, 29 తేదీల్లో జేఎన్టీయూ ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్స్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 12న ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు సర్వేయర్లతోపాటు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమించనున్నట్లు తెలిపారు. నక్షా లేని 413 గ్రామాలు రాష్ట్రంలోఉన్నాయన్నారు. నక్షా కోసం 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీసర్వే చేశామని, వీటి ఫలితాలను పరిగణనలోకి తీసుకుని మిగిలిన గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.



# నేడు ఎర్రగుడి గ్రామానికి ఎమ్మెల్యే శ్యాంబాబు రాక

తుగ్గలి:ఉదయం న్యూస్:

తుగ్గలి మండల పరిధిలోని గల ఎర్రగుడి గ్రామానికి ఆదివారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట రాముడు చౌదరిలు తెలియజేశారు.శనివారం రోజున విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని,ఏడాది పాలనలలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించడం ద్వారా మండల వ్యాప్తంగా గ్రామాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు విశేష స్పందన వస్తుందని వారు తెలియజేశారు. రాంపల్లి గ్రామం నందు ఆదివారం రోజు జరగవలసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఈనెల 20వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని, ఆదివారం రోజున గుత్తి ఎర్రగుడి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఆదివారం సాయంత్రం నిర్వహించు ఈ కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు హాజరవుతారని,కావున మండల పరిధిలోని గల తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు,వెంకట్రాముడు చౌదరిలు పిలుపునిచ్చారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న సినీ హీరో సంపూర్ణేష్ బాబు.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



భూత భవిష్యత్తు వర్ధమాన కాలజ్ఞానం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని సినిమా హీరో సంపూర్ణేష్ బాబు శనివారం దర్శించుకున్నారు. బ్రహ్మంగారిమఠం వచ్చిన ఆయన స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి రాగా దేవాలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య చారి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేపించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు బ్రహ్మంగారి పుస్తకాలతో పాటు బ్రహ్మంగారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం దివంగత పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి ప్రథమ పుత్రుడు వెంకటాద్రి స్వామిని మఠాధిపతి నివాసంలో కలిశారు .ఈ సందర్భంగా సినిమా హీరో సంపూర్ణేష్ బాబుకు బ్రహ్మంగారి చరిత్ర గూర్చి ఆయన వివరించారు. ఆ తర్వాత దృశ్యాలతో సన్మానించి స్వామి వారి పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బందితోపాటు సినిమా హీరోతోపాటు వచ్చిన సినీ నటులు తదితరులు పాల్గొన్నారు. సంపూర్ణేష్ బాబును చూడటానికి స్థానికంగా ఉన్న ప్రజలు భక్తులు ఎగ బడ్డారు

# కరెంటు ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్

గజ్వేల్ ప్రతినిధి, ఉదయం న్యూస్



పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కేసుల వివరాలు తెలియపరుస్తూ:27-5-2025 కొండపాక మండల కేంద్రంలో ఉన్న కరెంటు ట్రాన్స్ఫర్మర్ పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించి రైతులను బాగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏఈ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.
సిద్దిపేట జిల్లాలో మరికొన్ని గ్రామాలలో కూడా కరెంటు ట్రాన్స్ఫర్మర్లు పగలగొట్టి కాపర్ వైర్ దొంగలించిన నేరస్తులను తప్పకుండా పట్టుకోవాలని ఉద్దేశంతో గజ్వేల్ ఎసిపి నరసింహులు ఆధ్వర్యంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, బేగంపేట ఎస్ఐ మైపాల్ రెడ్డి, సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, రమణ, కానిస్టేబుళ్లు రమేష్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేష్, తిరుపతి, సతీష్, మజీద్, రత్నాకర్, చంద్రం, స్వప్న, వనిత, ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, రమేష్‌సిబ్బందితో కలిసి స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. టెక్నాలజీ మరియు సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగింది. నిందితుల వివరాలు:మహమ్మద్ అజారుద్దీన్ వృత్తి జెసిబి డ్రైవర్ నివాసం ఝూనతి గ్రామం, పీపాలఖేదా భరత్ పూర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.గత నాలుగు సంవత్సరాల క్రితం ట్రాన్స్ఫారం కరెంటు ట్రాన్స్ఫారం పగలగొట్టి కాపర్ వైర్ దొంగదించిన కేసులో శామీర్ పేట పోలీసులు అరెస్టు చేసినారు,
మహమ్మద్ షాకీర్ తండ్రి అక్రమ్, వృత్తి జెసిబి ఆపరేటర్, నివాసం ఝూనతి గ్రామం, పీపాలఖేదా భరత్ పూర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.ఇద్దరు నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగిందిపరారీ లో ఉన్న నిందితుల వివరాలు: తెలీమ్ ఖాన్ వృత్తి జెసిబి డ్రైవర్, నివాసం ఝూనతి గ్రామం, పీపాలఖేదా భరత్ పూర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.సలీమ్ అలియాస్ సోహెల్, అక్రమ్
పై నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు: 272 కేజీల కాపర్ వైర్
3, 24, 700 రూపాయలు ఒక మోటార్ సైకిల్ పై నిందితులందరూ కలసి గత కొన్ని నెలల నుండి గ్రామాలలో తరచుగా తిరుగుతూ ఎక్కడెక్కడ కరెంటు ట్రాన్స్ఫార్మ్ లు ఉన్నాయో కనుక్కొని వాటిని గమనించి రాత్రి సమయాలలో కరెంటు ట్రాన్స్ఫార్మ్ లు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించుకుని పోయి అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేయుచున్నారు. పై నిందితులు చేసిన దొంగతనాల వివరాలు:సిద్దిపేట జిల్లాలో వివిధ గ్రామాలలో కలసి 26 ట్రాన్స్ఫర్మలు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించారు.
మెదక్ జిల్లాలో వివిధ గ్రామాలలో కలసి 34 ట్రాన్స్ఫర్మలు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించారు. కరీంనగర్ జిల్లాలో వివిధ గ్రామాలలో కలసి 19 ట్రాన్స్ఫర్మలు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించారు.
వరంగల్ జిల్లాలో వివిధ గ్రామాలలో కలసి 63 ట్రాన్స్ఫర్మలు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించారు.
రాచకొండ కమిషనరేట్ పరిధిలో వివిధ గ్రామాలలో కలసి 40 ట్రాన్స్ఫర్మలు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించారు.
సైబరాబాద్ పరిధిలో వివిధ గ్రామాలలో కలసి 2 ట్రాన్స్ఫర్మలు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించారు. పెద్దపల్లి జిల్లాలో ఒక గ్రామంలో 1 ట్రాన్స్ఫర్మలు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించారు.
మొత్తం 185 కేసులలో నిందితులుగా ఉన్నారు.
పై నిందితులు అందరూ కలసి జెసిపి డ్రైవర్లు మరియు ఆపరేటర్లుగా పనిచేస్తూ వివిధ ప్రదేశాల్లో తిరుగుతూ వచ్చే డబ్బులు జల్సాలకు సరిపోనందున కరెంటు ట్రాన్స్ఫర్మర్లు పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగతనం చేసి వచ్చే డబ్బులతో జల్సాలు చేద్దామని నిర్ణయించుకుని పై దొంగతనాలు చేయడం జరిగిందని తెలిపారు.
పై నిందితులను పై నిందితులను పట్టుకొని రాష్ట్రంలో ను వివిధ జిల్లాలో 185 కేసులను చేదించి ప్రాపర్టీ రికవరీ చేసిన విషయంలో కీలక పాత్ర వహించిన తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, బేగంపేట ఎస్ఐ మైపాల్ రెడ్డి, సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, రమణ, కానిస్టేబుళ్లు రమేష్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేష్, తిరుపతి, సతీష్, మజీద్, రత్నాకర్, చంద్రం, స్వప్న, వనిత ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, రమేష్ లను అభినందించి నగదు రివార్డు అందజేయడం జరిగింది.
డాక్టర్ బి. అనురాధ
కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

# వైయస్సార్ సిపీ నేత ఇరగం రెడ్డి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన రెడ్యం సోదరులు.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



దువ్వూరు మండలం, చిన్నశింగన పల్లెగ్రామానికి చెందిన వైయస్సార్ సిపీ దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి సోదరుడు వైయస్సార్ సిపి నేత ఇరగంరెడ్డి రామకృష్ణారెడ్డి కర్నూలులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకొని తన స్వగ్రామం ఐన చిన్న శింగనపల్లెలోని వారి స్వగృహానికి రావడం తెలుసుకున్న వైయస్సార్ సిపి నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ ఛైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత,కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ ఛైర్మన్ రెడ్యంచంద్రశేఖర్ రెడ్డిలు శనివారం ఇరగం రెడ్డి రామకృష్ణారెడ్డిని పరామర్శించి,జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రామకృష్ణారెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి,వైసీపీ నేతలు నారుపల్లె సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే వరకు పోరాటం కేతూరి శివన్న

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలి గోపి రజక రజక నాయకులు 78 సం.లుగా ఎస్సీ రిజర్వేషన్ కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ఉన్నారు కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న,జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ అధ్యక్షతన 12-7-2025 శనివారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేస్తున్న దోభీలను భిన్న రిజర్వేషన్లు కల్పించడం చాలా అన్యాయమని కాబట్టి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఒకే రిజర్వేషన్ క్రిందకు తీసుకొచ్చి రజకులకు న్యాయం చేయాలని కోరారు.

జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ రజకుల చిరకాల వాంఛ ఐనా ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో లేవనెత్తిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలుగు రాష్ట్రాలలో రజకుల సత్తా ఏంటో చూపెడతామని స్థానిక సంస్థల్లో మా ఓటుతో సమాధానం చెబుతామని ఆయన అన్నారు.ముఖ్యనాయకుల సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సతీష్ కుమార్, జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్,పట్టణ అధ్యక్షులు యాదేశ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి మైబూబ్,పట్టణ కార్యవర్గ సభ్యులు నర్సిములు, లక్ష్మణ్, రాజు మరియు రాము తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ' తప్పులకు రైతులకు శిక్షా?

**ఉదయం న్యూస్ :**



జగన్ జమానాలో జరిగిన రీ సర్వే రైతులను సమస్యల ఊబిలో పడేసింది. వందేళ్ల తర్వాత మేమే సర్వే అని గొప్పగా చాటుకొని రైతాంగాన్ని ఎన్నో సమస్యలను అంటగట్టింది. జగన్ ప్రభుత్వం రైతుల సమక్షంలో రీ సర్వే చేయకుండా అత్యాధునిక పరికరాలతో సర్వే చేస్తున్నామని చెప్పినా ఉన్నతాధికారులు నమోదును ఇష్టానుసారం, ఒక రైతు పేరిట ఉన్న సర్వే నెంబర్ను మార్చి పక్కనే ఉన్న ఇద్దరి, ముగ్గురు రైతులను కలిపి ఎల్ పి ఎం పేరుతో ఒకే సర్వే నెంబర్ ఇచ్చారు. ఒకే కుటుంబానికి వారినే కాకుండా ఇతరులతో కలిపి జాయింట్ ఎల్పిఎం ఇచ్చారు. రిజిస్ట్రేషన్ అధికారులు ఆ జాయింట్ ఎల్ పి యం ను విడదీసి, ప్రతి వారికి ప్రత్యేకంగా ఒక సర్వే నెంబర్ కేటాయిస్తే తప్ప రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదు అంటున్నారు. దీనివల్ల లక్షలాది మంది రైతులు తమ భూమిని కుటుంబ అవసరాలకు అమ్ముకోవడానికి బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడానికి వీలుకాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు తెలుగుదేశం నాయకుడు మిర్త్రీ సురేష్ ఆవేదన చెందారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గుర్తించింది. రీ సర్వే చేసి జాయింట్ ఎల్పీఎం లను విడదీయడానికి రూపాయలు 50 చెల్లించాలని జూన్ 30 వరకు మాత్రమే ఈ అవకాశం రైతులకు తెలిపింది. తర్వాత దరఖాస్తు చేసుకుంటే వారు రూపాయలు 550 కట్టాలని చెప్పింది. తప్పులు చేసింది. ఇవి రెవెన్యూ అధికారులు, శిక్ష రైతులకా రైతన్నలు విస్మయం వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయంలో వందల సర్వేయర్లను ప్రభుత్వం నియమించింది. ఉచితంగా సర్వే చేయించకుండా 550 రూపాయలు కట్టించుకోవడం సరికాదని ప్రభుత్వానికి వినివిస్తున్నారు. వాటివల్ల లక్షలాదిమంది కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంది. ఈ సమస్యలపై శ్రద్ధ పెట్టాలి. రీ సర్వే చేసి చిక్కులను తొలగించాలని మిర్త్రీ సురేష్ అభిప్రాయపడ్డాడు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం....

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ జేజేలు పలుకుతున్నారు అని ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు శనివారం బద్వేల్ లో ఆయన మాట్లాడారు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ తో మహిళలు కు వంటింటి కష్టాలు తొలగిపోయాయి అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపుతో వృద్ధులు వితంతువులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారని తెలిసి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అర్హులకు అందరికీ అందివ్వాలని ఎంతో శ్రద్ధతో న్యాయం జరిగేదిశగా వెళుతున్నారని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం లో ప్రజల హక్కులను కాలరాశి జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందని తెలిపారు జగన్ నియంతృత్వంతో రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలయిందని చెప్పారు ప్రతి ఇంటిలో చంద్రబాబు పరిపాలనకు ఆశీస్సులు అందుతున్నాయని దుర్మార్గం పరిపాలన వెళ్ళిపోయిందని ఇప్పుడు ఆనందంగా ఉన్నామని ప్రజల నోటి నుండి వినిపిస్తున్న మాట ఇదే సూర్యనారాయణ రెడ్డి అన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**స్కూటీపై వెళుతూ కింద పడి వ్యక్తి మృతి**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



తన భార్యను స్కూటీపై ఎక్కించుకొని తన సొంత ఊరికి వెళితే మల్లెపల్లె సమీపంలోని శ్రీరామ్ నగర్ వద్ద స్కూటీ పైనుంచి పడి భర్త సుబ్బరాయుడు 70 మృతిచెందాడు వివరాల్లోకెళితే తన కుమారుడు నాగార్జున ఆచారి బ్రహ్మంగారిమఠంలో నివాసం ఉంటున్నాడు తన కుమారునికి చెప్పి తల్లి తండ్రి ఇద్దరు స్కూటీ పైన తన సొంత ఊరైన కాశినాయన మండలం ఇటుకుల పాడు గ్రామానికి బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యంలో తన భార్య చీర స్కూటీ వెనుక పేరుకు తగులుకొని లాగడంతో భార్యాభర్తలిద్దరూ కింద పడ్డారని పడ్డవారిలో భర్త అక్కడికక్కడే చనిపోగా ఆయన భార్యకు చిన్నపాటి గాయాలయ్యాయి విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు వెంటనే అక్కడికి చేరుకొని చూసేటప్పటికీ భార్యాభర్తల్లో ఒకరు మృతి చెందినట్లు గుర్తించారు. మహిళకు ప్రథమ చికిత్స చేసి వివరాలు తెలుసుకొని బ్రహ్మంగారిమఠంలో ఉన్న తన కుమారుడు కు విషయం తెలుపగా హుటాహుటిన వెళ్లి మృతి చెందిన తన తండ్రిని చూసి బోరున నిలపించారు. గంట క్రితం వరకు ఇంట్లో పిల్లలతో ఆడుకుంటూ ఉన్నారు ఇప్పుడు ఎక్కడికి పోయారు మీరు మాకు దిక్కవరంటూ రోధిస్తూ ఉంటే చూపరులు సైతం తమ బాధను చూడలేకపోయారు విషయం తెలుసుకున్న ఇటుకుల పాడు గ్రామస్తులు కూడా అక్కడికి చేరుకొని మృతుని తమ గ్రామానికి తీసుకెళ్లారు. భర్తతో కలిసి ఆనందంగా వెళుతున్న భార్య క్రింద పడ్డ మేము చేరుకునే లోపు నా భర్త చనిపోయాడనే విషయం తెలుసుకున్న ఆమె అక్కడే బోరుణ విలపిస్తూ ఉండటంతో ఆమె బాధను ఎవరు ఆపలేకపోయారు. అంతలోనే ఆమె కూడా స్పృహ తప్ప డంతో అక్కడే ఉన్న ప్రజలు కావడం తీసుకొచ్చి తాత్కాలిక పరిచర్యలు చేశారు. ఈ విషయంపై కాశి నాయన మండలం పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిసింది .

# శ్రీకాళహస్తీశ్వరాలయం లో తుని ఎమ్మెల్యే యనమల దివ్య

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జులై 12**



మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు,కుమార్తె యనమల దివ్య, ఎమ్మెల్యే తుని, గవర్నమెంట్ విప్ సభ్యులు కుటుంబ సమేతంగా శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనాని కి విచ్చేశారు. వీరికి శ్రీకాళహస్తి ఎమ్మెల్య బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం, స్వామి అమ్మవార్ల చిత్ర పటం, తీర్థప్రసాదాలు అందజేశారు

# ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి**



రావుల గిరిధర్ ఐపీఎస్., ప్రతి ఒక్క కేసుపై సీఐ అధికారి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి.. సక్రమంగా దర్యాప్తు నిర్వహించి నేరస్థులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి. దృశ్య సమీక్షా ద్వారా అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీజిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా

దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షుణ్ణంగా పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ గిరిధర్ ఐపీఎస్.,అన్నారు.శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పెండింగ్ కేసులపై దృశ్య సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమితలిమిట్లో ఉండాలని. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సీఐ లకు సూచించారు.

పోక్సో, అత్యాచార కేసులలో జిల్లా భరోసా సేవలను వినియోగించుకొని, బాధితులకు మెడికో, లీగల్ సేవలను అందిస్తూ, వీలైనంత త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, దోషులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, ఐటి కోర్, డిసిఆర్బి, కమ్యూనికేషన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కలిసిన కాపాడు సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా చాపాడు సహకారపరపతి సంఘం అధ్యక్షుడు నరసింహా రెడ్డి శనివారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్గా తనను నియమించడం పట్ల అందుకు సహకరించిన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపేందుకు వచ్చానని నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కు బొకె ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చాపాడు రైతు సహకార పరపతి సంఘం చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ మా సొసైటీ ద్వారా చాపాడు మండలంలోని రైతులందరికీ మరిన్ని సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చాపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయాల అభివృద్ధి:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఒక్క కొత్త ఆలయం కు కూడా నిధులు ఇవ్వలేదు.

ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు పత్రాలు తీసుకొచ్చిన,నియోజకవర్గం నాలుగు దేవాలయాలకు 1కోటి 48 లక్షలు మంజూరు.

ఆలయాల ప్రతినిధులకు, గ్రామాల ప్రజలకు మంజూరు పత్రాలని అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.

కెసిఆర్ ముఖ్య మంత్రిగా సిద్దిపేట నియోజకవర్గం అనేక దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లోని నాలుగు దేవాలయాలకు రూ. 1కోటి 48లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. కెసిఆర్ ముఖ్యమంత్రి నాయకత్వం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అనేక దేవాలయాలు మంజూరు చేసుకున్నామని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయ అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపి, ప్లాన్స్ ఎస్టిమెట్స్ వేసి అప్రూవల్ చేశామని చెప్పారు. ఈ ప్రభుత్వం పై మంత్రి పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేపించామని చెప్పారు. గత ప్రభుత్వం లో ఆలయాలకు పూర్వ వైభవమ్ తెచ్చామని, ఈ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయిన ఒక్క కొత్త ఆలయాలనికి నిధులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గం లో శివాలయం రాజ్ గోపాల్ పేట్ 35లక్షలు

బీరప్ప టెంపుల్ - అనంత సాగర్ - 32లక్షలు

సీతా రామ చంద్ర స్వామి టెంపుల్ - రాఘవా పూర్ 36 లక్షలు...శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం - రావూరుకుల 50లక్షలు మొత్తం గా కోటి 48 లక్షలు మంజూరు చేసుకున్నామని చెప్పారు.. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలకి ఆలయాల ప్రతినిధులకు మంజూరు పత్రాన్ని అందజేశారు త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం చేసేల కృషి చేస్తానని చెప్పారు.

# శివయ్య సేవ లో కొల్లు రవీంద్ర

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జులై 12**



ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబ సభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరాలయం కు విచ్చేశారు. శనివారం సహస్ర లింగం వద్ద ప్రత్యేక రాహు కేతు కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బాపి రెడ్డి స్వాగతం పలికారు తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్థ ప్రసాదాలు,మంత్రి కొల్లు రవీంద్ర కు ఇఓ అందజేశారు

# పట్టణ వైయస్సార్ విద్యార్థి విభాగం (వైయస్సార్ ఎస్ యు)అధ్యక్షులుగా పి.ఉస్సేన్

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్సార్సీపి విద్యార్థి విభాగం (వైయస్సార్ ఎస్ యు) పట్టణ అధ్యక్షులుగా పింజరి హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం రోజున వివిధ విభాగాల ఎన్నిక భాగంగా తెలిపారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, నియోజకవర్గ ఇన్చార్జి బుట్టా రేణుక మేడంకు, వైయస్సార్ జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి గారికి, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి గారికి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్ అన్నగారికి, సీనియర్ నాయకుల బుట్ట నీలకంఠ అన్నగారికి, ప్రతుల్ అన్నగారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వైసిపి పార్టీ మరి విద్యార్థి విభాగానికి అభ్యున్నతే ధ్యేయంగా, లక్ష్యంగా పనిచేస్తానని , ఈ పదవికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కుటమీ ప్రభుత్వంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తామని తెలిపారు

# రైతు సేవ సహకార పరపతి సంఘం

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ప్రభుత్వం ఖాజీపేట సిండికేట్ సొసైటీ చైర్మన్ గా నియమించడం పట్ల సహకారం అందించిన పుట్టా సుధాకర్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన హరినాథ్ రెడ్డి శనివారం ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ను శాలువా, బొకేతో ఘనంగా సత్కరించిన హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ బిఖాజీపేట ప్రాంత రైతులకు సిండికేట్ రైతు సేవా సహకార సంఘం ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్న హరినాథ్ రెడ్డితెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మి రెడ్డి, రవీంద్రా రెడ్డి, నంద్యాల సుబ్బయ్య, ఫరూఖ్, సొసైటీ మెంబెర్స్ నాగేశ్వరుడు, ఓబుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణానికి రాచమల్లు రవి శంకర్ రెడ్డి 15 లక్షల భారీ విరాళం. .

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని నంద్యాల రోడ్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు శ్రీ సుబ్రమణ్య స్వామి గర్భగుడి ని శ్రీ రాచమల్లు రవిశంకర్ రెడ్డి శనివారం ఉదయం 7 గం!! లకు అయ్యప్ప స్వామి గురువులు ,భక్తులు ,ప్రజల మధ్య టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు . రాచమల్లు రవిశంకర్ రెడ్డి గ సుబ్రహ్మణ్యస్వామి గుడి నిర్మాణానికి గాను 15,00,000/- (పదహైదు లక్షల రూపాయలు) విరాళం ఇచ్చారు . ఈ సందర్భంగా దాత రాజ్యమల్లు మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న ఆలయం వల్ల నిర్మాణానికి సంబంధించి సహకరించాలని తనను కొందరు అయ్యప్ప స్వాములు కలిశారని అందువల్ల ఇక్కడ ఉన్న దేవాలయం పూర్తి కావాలని ఉద్దేశంతో నా వంతుగా ఈ 15 లక్షల రూపాయలు ఆలయ కమిటీ వారికి అందజేశానని అవసరమైతే నా ద్వారా గాని నా తరపున మిగిలిన దాతలు ద్వారా గాని మరికొంత సొమ్మును కూడా ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తాను కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# రాజీనామాకు ఆమోదం



తెలంగాణ: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీజేపీ హైకమాండ్ షాక్ ఇచ్చింది. పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నందుకు ఆయన రాజీనామాను ఆమోదించింది. తెలంగాణ బీజేపీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తితో వారం రోజుల క్రితం రాజాసింగ్ రాజీనామా చేశారు. ఆయన లేఖలోని అంశాలు పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉన్నాయని బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ తెలిపారు. జేపీ నడ్డా సూచనతో రాజీనామాను ఆమోదించినట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికను రాజాసింగ్ వ్యతిరేకించారు.

గత కొన్నిరోజులుగా పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తూ వివాదాల్లో నిలుస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీజేపీ హైకమాండ్ భారీ షాకిచ్చింది. ఆయన రాజీనామాను ఆమోదించింది. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. గోషామహల్ ఎమ్మెల్యే అయిన రాజాసింగ్ గత కొంత కాలంగా పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారు. తెలంగాణ బీజేపీ ఎన్నికలపై అసంతృప్తి వ్యక్తం చేయడం మాత్రమే కాక.. బహిరంగ విమర్శలు చేశారు.

అంతటితో ఆగక ఆయనే స్వయంగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి రెడీ అయ్యారు. తన వివాదాస్పద నిర్ణయాలతో పార్టీని ఇరుకున పెడుతూ వస్తోన్న రాజాసింగ్.. కొన్ని రోజుల క్రితం బీజేపీకి రాజీనామా చేశారు. తెలంగాణ బీజేపీలో చోటు చేసుకుంటున్న పరిణామాలకు నిరసనగా తాను ఈనిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటించారు.

ఈ క్రమంలో రాజాసింగ్ నిర్ణయాన్ని బీజేపీ అధిష్టానం ఆమోదించింది. ఆయన రాజీనామాను ఆమోదిస్తున్నట్లుగా శుక్రవారం నాడు అనగా జులై 11 నాడు బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ అధికారిక ప్రకటన చేశారు. రాజాసింగ్ సమర్పించిన లేఖలోని అంశాలు పార్టీ పని విధానం, సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉన్నాయని అరుణ్ సింగ్ తెలిపారు. అలానే రాజాసింగ్ లేవనెత్తిన అంశాలు అసంబద్ధంగా ఉన్నాయన్నారు. దీంతో బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సూచనతో రాజాసింగ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు అరుణ్ సింగ్ ప్రకటించారు.

రాజాసింగ్.. ఇటీవలే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాజీనామా లేఖను సమర్పించారు. కిషన్ రెడ్డి.. దీన్ని పార్టీ హైకమాండ్‌కి పంపించారు. ఈ క్రమంలో నేడు అధిష్టానం రాజాసింగ్ రాజీనామా లేఖను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. రాజాసింగ్ గత కొంతకాలంగా రాష్ట్ర బీజేపీ అధిష్టానంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావును ఎంపిక చేయడానికి వ్యతిరేకిస్తూ రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజాసింగ్ మాట్లాడుతూ.. తాను బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వచ్చానని.. కానీ తన అనుచరులను కొందరు బెదిరించారంటూ రాజాసింగ్ అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవి కోసం ఆయనకు మద్దతుగా ముగ్గురు కౌన్సిల్ నంబర్లు సంతకాలు పెట్టారని.. కానీ వాళ్లను కూడా బెదిరించారన్నారు. అధ్యక్షుడిని ఎప్పుడో సెలక్ట్ చేశారని.. ఇప్పుడు జరిపిన ఎన్నికలు కేవలం నామమాత్రమే అని రాజాసింగ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావొద్దని కోరుకునే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుందన్నారు. పార్టీ విధానాలతో తాను విసిగిపోయానని.. అందుకే రాజీనామా చేస్తున్నాని.. మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో అధిష్టానం కూడా ఆయన రాజీనామాను ఆమోదించింది.

# తండ్రి కోసం చిన్నారుల కన్నీటి వేదన



హనుమకొండ: కరోనా మహమ్మారి హనుమకొండ లోని తీగల సాంబమూర్తి కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. ఎలక్ట్రీషియన్‌గా పనిచేసే సాంబమూర్తి ఊపిరితిత్తుల సమస్యతో నాలుగేళ్లుగా ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌పై జీవిస్తున్నారు. భార్య సంధ్య కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. రూ. 80 వేల కరెంటు బిల్లు బకాయి పడటంతో విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని అధికారులు తెలిపారు. దీంతో 'కరెంటు తీసేస్తే మా నాన్న ప్రాణం పోతుంది' అంటూ చిన్నారులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని కోరుతున్నారు.

చక్కని ఇల్లాల్లు, రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలు. ఆనందంగా సాగిపోతున్న జీవితం. అంతా బాగుంది అనుకునేలోపు.. కరోనా మహమ్మారి ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ఇంటి పెద్దను తీవ్ర అనారోగ్యం పాలయ్యేలా చేసింది. ప్రతిక్షణం మృత్యువుతో పోరాడుతూ.. దినదిన గండంగా బతుకీడ్చే దుస్థితికి తీసుకొచ్చింది. అడిగింది కాదనకుండా అన్నీ ఇచ్చే తండ్రి అలా అచేతనంగా పడి ఉండటంతో ఇద్దరు చిన్నారులకు కన్నీరే మిగిలింది. అప్పటి వరకు గడపదాటిని ఆ ఇల్లాలు కూలీకి వెళ్లే పరిస్థితి వచ్చింది. నిజంగా వారి వేదన అంతులేనిది, ఆ హృదయవిదారక దృశ్యం చూసేవారిని కదిలిస్తోంది. హనుమకొండలోని దర్గా కాజీపేటకు చెందిన 37 ఏళ్ల తీగల సాంబమూర్తి గతంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ తన భార్య సంధ్య, కుమార్తె రిషిక, కుమారుడు ప్రణయ్‌లను సంతోషంగా పోషించుకునే వారు. కానీ 2021లో అతడిని కరోనా సోకగా.. ఆసుపత్రుల్లో చికిత్స కోసం ఉన్నదంతా ఖర్చుపెట్టి ప్రాణాలతో బయటపడ్డాడు. కానీ వైరస్ అతడి ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో శ్వాస తీసుకోవడం అత్యంత కష్టంగా మారింది. ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌పైనే జీవించగలరని తేల్చి చెప్పడంతో.. గత నాలుగేళ్లుగా సాంబమూర్తి మంచానికే పరిమితమై జీవనపోరాటం చేస్తున్నారు. సాంబమూర్తి వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలు భారంగా మారాయి. ఆయన భార్య సంధ్య వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీలో రోజువారీ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. వచ్చిన కొద్దిపాటి ఆదాయం కుటుంబ పోషణకు, సాంబమూర్తి మందులకే సరిపోవడంతో గత సుమారు రెండేళ్లుగా కరెంటు బిల్లులు చెల్లించలేకపోతున్నారు. ఇప్పటికే రూ. 80 వేల వరకు బిల్లులు బకాయిపడ్డారు. మానవతా దృక్పథంతో విద్యుత్తు శాఖ ఉద్యోగు లు ఇన్నాళ్లూ గడువు ఇస్తూ వచ్చారు. అయితే, ఇప్పుడు బిల్లు కట్టకపోతే కరెంటు కనెక్షన్ తొలగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 'కరెంటు తీసేస్తే మా నాన్న ఊపిరి ఆగిపోతుంది. బిల్లు కట్టే పరిస్థితి మాకు లేదు' అని చిన్నారులు కన్నీళ్లతో వేడుకుంటున్నారు. వారి తండ్రికి ఊపిరి పోసి, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, దాతలను వేడుకుంటున్నారు. సాయం చేయదల చిన వారు ఫోన్ నంబరు 73961 74727లో సంప్రదించాలని ఆ కుటుంబం విజ్ఞప్తి చేస్తోంది.

# ఇంజినీరింగ్ కాలేజీలకు బిగ్ షాక్

తెలంగాణ: హైకోర్టు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు షాక్ ఇచ్చింది. ఫీజుల పెంపు పిటిషన్లను కొట్టివేస్తూ.. ఆరు వారాల్లో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించింది. ఫీజుల పెంపులో ఏటా జాప్యంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది, డిసెంబర్‌లో వచ్చిన ప్రతిపాదనలపై జూన్ వరకు నిర్ణయం తీసుకోకపోవడాన్ని ప్రశ్నించింది. తెలంగాణలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఫీజులు పెంచాలని దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. ఫీజుల పెంపునకు సంబంధించిన వినతులపై ఫీజుల నియంత్రణ కమిటీ ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని హైకోర్టు తేల్చి చెప్పింది.




ప్రభుత్వం ఫీజుల పెంపునకు నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ సుమారు 11 ఇంజినీరింగ్ కాలేజీలు గురువారం లంచ్ మోషన్ రూపంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ పిటిషన్లపై విచారణ జరిపారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల పెంపునకు సంబంధించి ఏటా జరుగుతున్న జాప్యంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విచారణ చేపట్టి మూడేళ్లకోసారి కాలేజీలను పరిశీలించి ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోలేకపోవడం సరికాదని చెప్పింది. ఫీజుల పెంపు కోసం డిసెంబర్‌లో ప్రతిపాదనలు వస్తే జూన్ వరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని నిలదీసింది. కమిటీలో 15 మంది సభ్యుల వరకు ఉన్నారని.. అయినా ఇంత జాప్యమెందుకు? అని హైకోర్టు ప్రశ్నించింది. అంతేకాకుండా.. ఫీజులు పెంచాలని ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు ? కౌన్సెలింగ్ పూర్తయ్యాక పిటిషన్లు వేయడం ఏంటి ? అని కాలేజీలను హైకోర్టు నిలదీసింది.

కాలేజీల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. డిసెంబర్‌లో ప్రతిపాదనలు పంపగా మార్చిలో కమిటీ సమావేశమై తమ ప్రతిపాదనలను ఆమోదించిందని కోర్టుకు తెలిపారు. అయితే.. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ కొన్ని కాలేజీలు గత ఏడాది కంటే సుమారు 70 నుంచి 90 శాతం వరకు ఫీజుల పెంపు కోరుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ప్రైవేటు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ ఫీజుల విషయంలో ఆరు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ తీర్పు విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రస్తుతానికి కొంత ఊరటనిచ్చింది, అయితే ఫీజుల పెంపుపై తుది నిర్ణయం ఇంకా ప్రభుత్వం చేతుల్లోనే ఉండటం గమనార్హం.

# ఫ్యాన్సీ నెంబర్‌కు కళ్లు చెదిరే ధర..

**అత్యధికంగా రూ. 11,09,999 చెల్లించి హర్ష కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ౹+ 24౹ా 9999 నంబరును సొంతం చేసుకుంది. గతంలోనూ ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో 9999 నెంబర్ రికార్డు ధర పలికింది. ఓ వాహనదా రుడు ఆ నెంబర్‌ను రూ. 19 లక్షలకు దక్కించుకున్నాడు.**

**తాజాగా వరంగల్ ఆర్టీఏ ఆఫీసులో జరిగిన వేలంతో ఫ్యాన్సీ నంబర్ల కోసం వాహనదారులు ఎంత ఆసక్తి చూపుతున్నారో.. ఎంత వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నారో మరోసారి రుజువు చేసింది. ఈ పరిణామం ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా.. ఫ్యాన్సీ నంబర్ల మార్కెట్ ఎంత పెద్దదో తెలియజేస్తుంది.**

వరంగల్: ఆర్టీఏ కార్యాలయంలో గురవారం (జులై 10) నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్ల వేలం ద్వారా ఆ శాఖకు భారీగా ఆదాయం వచ్చింది. వాహనాలకు ఫ్యాన్సీ నంబర్లను దక్కించుకునేందుకు పలువురు పోటీపడ్డారు. 9999 ఫ్యాన్సీ నెంబర్‌కు అత్యధిక ధర పలికింది. ఓ వాహనదారుడు ఆ నెంబర్‌ను రూ. 11 లక్షలకు సొంతం చేసుకున్నాడు.

కొంత మందికి కొత్త బైక్‌లు, కార్లు కొనడం అంటే చాలా ఇష్టం. మార్కెట్‌లోకి కొత్త మోడల్ రాగానే వాటిని కొని తమ గ్యారేజీలో పెట్టుకుంటారు. మరికొందరు తమ పాత వాహనాలనే ఏళ్ల తరబడి జాగ్రత్తగా చూసుకుంటూ మురిసిపోతారు. అయితే ఇంకొక వర్గం కూడా ఉంది. వీళ్లు కొత్త వాహనాలు కొనడమే కాదు.. వాటికి ఫ్యాన్సీ నంబర్లు దక్కించుకోవడానికి కూడా చాలా ఆసక్తి చూపుతారు.

ఫ్యాన్సీ నంబర్ల పట్ల ఆసక్తి ఉన్నవారు తమకు నచ్చిన నంబర్లను సొంతం చేసుకోవడానికి లక్షలు ఖర్చు చేయడానికి కూడా ఏమాత్రం వెనుకాడరు. చాలా మంది న్యూమరాలజీని (సంఖ్యాశాస్త్రాన్ని) బలంగా నమ్ముతారు. తమకు అదృష్టం తెచ్చే సంఖ్యలు, పుట్టిన తేదీకి సంబంధించిన సంఖ్యలు, లేదా ఏదైనా ప్రత్యేకమైన గుర్తుగా భావించే నంబర్లను ఎంచుకుంటారు. కొన్నిసార్లు వాహనం ధర కంటే కూడా ఫ్యాన్సీ నంబర్‌కు ఖర్చు చేసే మొత్తమే ఎక్కువ ఉంటుంది. అటువంటి వారి ఆశే ఇప్పుడు తెలంగాణ రవాణా శాఖ (ఆర్టీఏ)కు కాసుల వర్షం కురిపిస్తోంది. వరంగల్ ఆర్టీఏ అధికారులు నిర్వహించిన ఫ్యాన్సీ నంబర్ల వేలం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది.

వరంగల్ ఆర్టీఏ కార్యాలయంలో 9999 నంబరు రికార్డు ధర పలికింది. ఈ నంబరు ఏకంగా రూ. 11,09,999కి అమ్ముడైంది. వాస్తవానికి ఈ నంబరుకు రవాణా శాఖ నిర్ణయించిన కనీస ధర రూ. 50 వేలు మాత్రమే. గురువారం ఈ నంబరు కోసం నలుగురు వాహనదారులు దరఖాస్తు చేసుకున్నారు.

వారి మధ్య రహస్య వేలం నిర్వహించగా.. అత్యధికంగా రూ. 11,09,999 చెల్లించి హర్ష కన్‌స్ట్రక్షన్స్ సంస్థ TG 24 A 9999 నంబరును సొంతం చేసుకుంది. గతంలోనూ ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో 9999 నెంబర్ రికార్డు ధర పలికింది. ఓ వాహనదారుడు ఆ నెంబర్‌ను రూ. 19 లక్షలకు దక్కించుకున్నాడు.



తాజాగా వరంగల్ ఆర్టీఏ ఆఫీసులో జరిగిన వేలంతో ఫ్యాన్సీ నంబర్ల కోసం వాహనదారులు ఎంత ఆసక్తి చూపుతున్నారో.. ఎంత వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నారో మరోసారి రుజువు చేసింది. ఈ పరిణామం ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా.. ఫ్యాన్సీ నంబర్ల మార్కెట్ ఎంత పెద్దదో తెలియజేస్తుంది. కాగా, ఈ విషయం తెలిసి చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ డబ్బుతో మరో కొత్త కారు కొనేయవచ్చు కదా అని చర్చించుకుంటున్నారు.



# ముగ్గురు కొడుకులున్నా.. నడిరోడ్డు మీద కన్నతల్లి..



మహబూబాబాద్: జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ముగ్గురు కుమారులు 78 ఏళ్ల వృద్ధ తల్లిని పట్టించుకో కుండా, ఆమెను రైతు వేదికలో వదిలివేశారు. కనీసం దుప్పటి కూడా కప్పకుండా వదిలేయడంతో చలికి వణుకుతూ, ఆకలితో అలమ టించింది. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు ఆమెకు ఆశ్రయం కల్పించారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందిస్తూ.. కన్నతల్లికి ఇదేనా మనం ఇచ్చే గౌరవం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.

నవ మాసాలు బిడ్డను కడుపులో కంటికి రెప్పలా మోసి.. పురిటి నొప్పులను ఆనందంగా భరిస్తూ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి.. తన శక్తినంతా ధారపోసి ఆ బిడ్డను అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేస్తుంది. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తుంది. బిడ్డ కోసం ప్రాణాలివ్వడానికి సైతం వెనకాడని తల్లి.. వారి నుంచి ఏం ఆశిస్తుంది. ముసలితనంలో తనకు తోడుగా ఉండి.. కడుపుకు పట్టెడన్నం.. మనసుకు నాలుగు మాటలు మాట్లాడితే చాలని భావిస్తుంది. కానీ చాలా మంది బిడ్డలు తల్లిదండ్రులు తమ కోసం చేసిన త్యాగాలను మర్చిపోయి.. వృద్ధాప్యంలో వారిని దిక్కుమొక్కులేని వారిగా నడి రోడ్డు మీద వదిలేసి.. చేతులు దులుపుకుంటుంటారు.

తాజాగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతి పేట గ్రామానికి చెందిన ఓ అభాగ్యురాలికి ఇదే పరిస్థితి కల్పించారు ఆమె బిడ్డలు. కన్నతల్లికి పట్టెడన్నం పెట్టడానికి ఆమె కొడుకులకు చేతులు రాలేదు. తమకు బరువుగా మారిన 78 ఏళ్ల కన్నతల్లిని వదిలించుకోవడం కోసం ఆ కుమారులు కర్కశంగా ప్రవర్తించారు. కనీసం ఆమె ఒంటి మీద సరైన బట్టలు కూడా వేయకుండా.. ఓ పల్చని దుప్పటి కప్పి.. రైతు వేదికలో వదిలేసి చేతులు దులుపుకున్నారు.

ఒంటి మీదున్న దుప్పటి చలి నుంచి కాపాడలేకపోవడం తో.. చలికి ఆ వృద్ధురాలు గజగజ వణికిపోసాగింది. కడుపులో ఆకలి బాధ.. బయటేమో చలి తీవ్రతతో ఆ తల్లి నరకం అనుభవించింది. అలాంటి స్థితిలో కూడా కొడుకులు తన కోసం వస్తారని ఆశగా ఎదురు చూడసాగింది. వృద్ధురాలి దీన స్థితి చూసి స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక ఆమె కొడుకుల మీద అధికారులకు ఫిర్యాదు చేశారు.

విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వృద్ధురాలి దీన స్థితి చూసి చలించిపోయారు. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టి.. ఆమెకు ఆశ్రయం కల్పించారు. అయితే ఆ వృద్ధురాలి దీన స్థితిని వర్ణించే వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇది కాస్త ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ దృష్టికి చేరింది. వృద్ధురాలి దీన స్థితిపై సజ్జనార్ స్పందిస్తూ.. కన్నతల్లికి మనం ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.

వీసీ సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో అమ్మా నీకెంత కష్టం అంటూ ఆ వృద్ధురాలి దీన స్థితి గురించి రాసుకొచ్చారు. 78 ఏళ్ల వయసులో కాలు కదపలేని స్థితిలో ఉన్న కన్న తల్లిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన ముగ్గురు కొడుకులు కర్కశకులుగా మారి ఆమెను రోడ్డున పడేశారు. ఇదేనా అమ్మకు మనం ఇచ్చే గౌరవం నవమాసాలు కని పెంచిన తల్లి అనే కనికరం కూడా కొడుకులకు లేకపోవడం బాధాకరం అంటూ ట్వీట్ చేశారు. దీనిపై పలువురు నెటిజనులు స్పందిస్తూ.. ఆమె కుమారుల తీరు మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఊరిలో దుష్టశక్తి ఉందని మాకు అలా తెలుస్తుంది..

తెలంగాణ సంస్కృతిలో.. ముఖ్యంగా గ్రామదేవతల జాతరలు, బోనాల పండుగల్లో పోతురాజులది కీలక పాత్ర. గ్రామ దేవతలు, పోతురాజు మధ్య విడదీయరాని సంబంధం ఉంటుంది. పోతురాజులను అమ్మవారికి తమ్ముడిగా భావిస్తారు. బోనాల ఊరేగింపులో పోతురాజులు అమ్మవారి ఘటానికి ముందు నడుస్తూ, డప్పుల దరువులకు అనుగుణంగా నృత్యాలు చేస్తారు. కొరడాలతో తమను తాము కొట్టుకుంటూ, వేప కొమ్మలతో అలంకరించుకుని, పసుపు, కుంకుమ పూసుకుని వారి విన్యాసాలు చేస్తారు. ఇది దుష్ట శక్తులను తరిమికొట్టడానికి, అమ్మవారి ఆగమనాన్ని సూచించడానికి ప్రతీకగా భావిస్తారు. తెలంగాణ గ్రామీణ సంస్కృతిలో భాగమైన పోతురాజులతో 'సమయం' తెలుగు ప్రత్యేక ఇంటర్వ్యూ..

# గ్రేటర్ పరిధిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేవారికి తీపి కబురు..



గ్రేటర్ హైదరాబాద్‌లో ఇసుక కొరత తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కొత్తగా నాలుగు ఇసుక బజార్లను ప్రారంభించింది. సన్న ఇసుక టన్ను రూ. 1800, దొడ్డు ఇసుక రూ. 1600 చొప్పున విక్రయిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలోని వట్టినాగులపల్లి, అబ్దుల్లాపూర్ మెట్, ఆదిభట్ల, మేడ్చల్ జిల్లాలోని భౌరంపేటలో ఇవి అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల రీచ్‌ల నుంచి ఇసుక వస్తుండగా.. వర్షాకాల కొరతను ఈ బజార్లు తీరుస్తాయి.

గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టే వారికి నిజంగా ఇది శుభవార్తే. ఇసుక కొరతను తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (%ఖూవీణజ%) కీలక చర్యలు చేపట్టింది. భారీ నిర్మాణదారులకు, వ్యక్తిగత వినియోగదారులకు ఇసుకను సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు నాలుగు కొత్త ఇసుక బజార్లను ఏర్పాటు చేసింది. ఇది నిర్మాణ రంగంలో ఎదురవుతున్న ఇసుక కొరత సమస్యకు ఒక పరిష్కారంగా మారనుందని అధికారులు తెలిపారు. ఈ నూతన ఇసుక బజార్లలో సన్న ఇసుకను టన్ను రూ. 1800కు, దొడ్డు ఇసుకను రూ. 1600కు విక్రయిస్తున్నట్లు %ఖూవీణజ% ప్రకటించింది. ప్రస్తుతం ఈ ఇసుక బజార్లు రంగారెడ్డి జిల్లాలోని వట్టి నాగులపల్లి, అబ్దుల్లాపూర్ మెట్, ఆదిభట్ల, మేడ్చల్ జిల్లాలోని భౌరంపేటలో అందుబాటులో ఉన్నాయి. ఈ అన్ని ఇసుక బజార్లలో నాణ్యమైన నదీ ఇసుక సరిపడా నిల్వ ఉందని, వ్యక్తిగత వినియోగదారులు, కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థల అవసరాలను తీర్చగలిగేలా పూర్తిస్థాయి లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



ఇటీవలి కాలంలో హైదరాబాద్ నగరంలో పరిసర ప్రాంతాల్లో ఇసుక కొరత నిర్మాణ రంగంలో పెద్ద సమస్యగా మారింది. ఇసుక సరఫరాలో జాప్యం, అధిక ధరలు, అక్రమ రవాణా వంటి సమస్యల వల్ల నిర్మాణ ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయి. దీనివల్ల నిర్మాణ వ్యయం పెరిగి, వినియోగదారులపై భారం పడుతోంది. నగరానికి ఇసుక ప్రధానంగా కృష్ణా, గోదావరి నదుల రీచ్‌ల నుంచి వస్తుంది. వర్షాకాలంలో నదీ రీచ్‌లలో తవ్వకాలు నిలిచిపోవడం కూడా కొరతకు ఒక కారణం. ఈ నేపథ్యంలో ఇసుక బజార్ల ఏర్పాటు నిర్మాణ రంగానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నారు.

ఆన్‌లైన్ బుకింగ్ వివరాలు..

వినియోగదారులు TSMDC సాండ్ సేల్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఇసుకను బుక్ చేసుకోవచ్చు. https://sand.telangana.gov.in/TGSandBazaarPortal/Masters/Home.aspx

మరింత సమాచారం లేదా సందేహాల నివృత్తి కోసం, వినియోగదారులు TSMDC హెల్ప్‌లైన్ నంబర్ 155242 ను సంప్రదించవచ్చు. అంతేకాకుండా, mdcltd@telangana.gov.inకు ఈ-మెయిల్ ద్వారా కూడా సంప్రదించే అవకాశం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు మరియు నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ విజ్ఞప్తి చేసింది. ఇది ఇసుక లభ్యతను మెరుగుపరచి, నిర్మాణ రంగానికి ఊతమిస్తుందని అధికారులు ఆశిస్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం







# గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడే!

నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న 'ది పారడైజ్' చిత్రం గ్లోబల్ స్థాయిలో విడుదల కానుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. రాఘవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, సినిమాలో ఆయన పాత్ర ప్రత్యేకంగా ఉంటుందని పేర్కొన్నారు. 'కిల్' సినిమాలో విలన్‌గా మెప్పించిన రాఘవ్, ఈ చిత్రంలోనూ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.

నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ది పారడైజ్'. 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న సినిమా ఇది. భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఈసారి పాన్ ఇండియా కాదు, గ్లోబల్ వైడ్ గా రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా స్టార్ క్యాస్టింగ్, టాప్ నాచ్ టెక్నిషియన్స్ ను ఈ ప్రాజెక్ట్ లోకి తీసుకుంటున్నారు. తాజాగా మేకర్స్ సినిమాకి సంబంధించిన ఓ క్రేజీ అప్డేట్ అందించారు.

'ది పారడైజ్' సినిమాలో నటించే ప్రధాన నటీనటుల గురించి ఇప్పటికే సోషల్ మీడియాలో వార్తలు ప్రచారంలో ఉన్నాయి. హీరోయిన్ గా ఫలానా బాలీవుడ్ బ్యూటీని తీసుకుంటున్నారని, విలన్ గా ఓ పాపులర్ స్టార్ నటించనున్నారని చెప్పుకుంటున్నారు. కానీ ఏదీ అఫీషియల్ గా అనౌన్స్ చేయలేదు. టైటిల్ గ్లింప్స్ ద్వారా మరాఠీ నటి సోనాలి కులకర్ణి కీలక పాత్రలో కనిపించనున్నారనే విషయం స్పష్టమైంది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ కూడా భాగమయ్యారని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. (బాహుబలి వస్తున్నాడు.. భారతీయ సినిమా చరిత్రను తిరగరాసిన వెండితెర అద్భుతానికి 10 ఏళ్లు!) రాఘవ్ జుయల్ పుట్టినరోజు సందర్భంగా 'ది పారడైజ్' టీమ్ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేసింది. ఆయన ఈ సినిమాలో ఓ యునిక్ రోల్ లో కనిపించనున్నారని, అది కచ్చితంగా అందర్నీ సర్ప్రైజ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాఘవ్ కు డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల తన క్యారక్టర్ గురించి వివరిస్తున్న ఓ వీడియోని షేర్ చేసారు. లూజ్ హాఫ్ హ్యాండ్స్ షర్ట్ ధరించి, క్లీన్ షేవ్, మీసాలతో కంప్లీట్ డిఫరెంట్ గా కనిపిస్తావని శ్రీకాంత్ చెబుతుండగా.. అద్భుతంగా ఉందని జుయల్ చెప్పడాన్ని ఈ వీడియోలో చూడొచ్చు. సెట్లో గన్నులు, గొడ్డళ్లు, రకరకాల ఆభరణాలు, పక్కనే దున్నపోతు వంటి సెటప్ చూస్తుంటే.. ఇందులో రాఘవ్ జుయల్ పాత్ర చాలా వైవిధ్యంగా ఉండబోతోందని తెలుస్తోంది. అది పక్కా విలన్ పాత్ర అనే సందేహాలు కలుగుతున్నాయి.



# రాజాసాబ్ సినిమాతో క్లాష్..

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వస్తున్న 'ది రాజాసాబ్' మూవీ డిసెంబర్ లో విడుదల కానుంది. ఇది ప్రభాస్ కెరీర్ లోనే మొదటి హారర్ కామెడీ చిత్రం. అయితే అదే రోజున సంజయ్ దత్ నటించిన మరో హిందీ సినిమా 'ధురంధర్' కూడా విడుదల కానుంది. రెండు సినిమాల్లోనూ సంజయ్ దత్ ఉండటంతో, ఈ క్లాష్ పై ఆయన స్పందించారు. రెండు చిత్రాలూ తనకు ముఖ్యమేనని, బాక్సాఫీస్ క్లాష్ ఉండకూడదని ఆయన కోరుకుంటున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'ది రాజాసాబ్'. ఇదొక రొమాంటిక్ హారర్ కామెడీ. ప్రభాస్ కెరీర్‌లోనే ఇది మొదటి హారర్ కామెడీ కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ పాన్ ఇండియా మూవీని డిసెంబర్ మొదటి వారంలో విడుదల చేయనున్నారు. అయితే దీనికి సోలో రిలీజ్ దొరకడం లేదు. పోటీగా మరో రెండు హిందీ సినిమాలను బరిలో దింపుతున్నారు. దీనిపై బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ స్పందించారు. 'ది రాజాసాబ్' సినిమాని డిసెంబర్ 5వ తేదీన థియేటర్లలోకి తీసుకొస్తామని మేకర్స్ ఇటీవలే అధికారికంగా ప్రకటించారు. రణవీర్ సింగ్ నటిస్తున్న 'ధురంధర్' అనే హిందీ మూవీని అదే రోజున రిలీజ్ చేయనున్నట్లు అనౌన్స్ చేసారు. అయితే ఈ రెండు సినిమాల్లోనూ సంజయ్ దత్ కీలక పాత్రలు పోషించారు. వేటికవే ప్రత్యేకమైన క్యారెక్టర్స్ లో కనిపించబోతున్నారు. ఈ సినిమాలు ఒకే రోజున షెడ్యూల్ చేయడంపై సంజూ భాయ్ మాట్లాడారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. రెండు చిత్రాల మధ్య క్లాష్ ఉండకూడదని కోరుకుంటున్నానని అన్నారు. రాజాసాబ్, ధురంధర్ సినిమాలలో రెండు డిఫరెంట్ క్యారెక్టర్స్ లో నటిస్తున్నాను. రెండు చిత్రాల మధ్య క్లాష్ ఏర్పడకూడదని నేను కోరుకుంటున్నాను. మేకర్స్ అలా చేయరని నేను ఆశిస్తున్నాను. ప్రతి సినిమా నాకు ముఖ్యమైనదే. ఎన్నో విభిన్నమైన పాత్రలు చేయడానికి నాకు అవకాశం లభించినందుకు అదృష్టంగా భావిస్తున్నా" అని సంజయ్ దత్ అన్నారు. మరి రాజాసాబ్, ధురంధర్ సినిమాల దర్శక నిర్మాతలు కూడా సంజయ్ మాదిరిగా ఆలోచించి, ఎవరైనా వెనక్కి తగ్గుతారేమో చూడాలి. 1998లో అక్కినేని నాగార్జున హీరోగా రూపొందిన 'చంద్రలేఖ' సినిమాలో సంజయ్ దత్ గెస్ట్ రోల్ లో కనిపించారు. ఆ తర్వాత రామ్ చరణ్ కథానాయకుడిగా తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కిన 'తుఫాన్' మూవీలో నటించారు. పూరీ జగన్నాథ్ డైరెక్ట్ చేసిన 'డబుల్ ఇస్మార్ట్' సినిమాలో విలన్ క్యారక్టర్ ప్లే చేసారు. ఇప్పుడు 'ది రాజాసాబ్' మూవీలో ప్రభాస్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. 'అఖండ 2'లోనూ సంజయ్ నటిస్తున్నారనే టాక్ ఉంది. 'కేడీ'తో పాటుగా 'షెరాన్ డి కౌమ్ పంజాబీ', 'బాప్' సినిమాలు కూడా సీనియర్ యాక్టర్ లైనప్ లో ఉన్నాయి.


# 'జెట్టి' హీరో.. రూ.2లక్షల సాయం



నటుడు ఫిష్ వెంకట్ చికిత్స కోసం అండగా నిలిచాడు హీరో మానినేని కృష్ణ. 'జెట్టి' చిత్రంతో హీరోగా పరిచయమైన ఆయన 100 %ణతీము౦ఎం ఖీశీబఅఝఅశీఅ% ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. తాజాగా ఫిష్ వెంకట్‌ను ఆస్పత్రిలో పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం ఆయన కూతురు స్రవంతికి రూ.2 లక్షల చెక్ అందజేశాడు. ఈ సందర్భంగా మాట్లాడిన మానినేని... 'పునరపి' అనే అవయవ దాన అవగాహన కార్యక్రమం ద్వారా జీవితం కాపాడే సంకల్పాన్ని పంచుకున్నాడు. సమాజంలో ప్రతి ఒక్కరూ అవయవ దానం గురించి తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎన్నో సినిమాల్లో కమెడియన్‌గా ప్రేక్షకుల్ని అలరించిన ఫిష్ వెంకట్ ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో ఉన్న సంగతి తెలిసిందే. కొంతకాలం క్రితమే తీవ్ర అనారోగ్యానికి తోడు కాలికి సర్జరీ కావడంతో ఇంటికే పరిమితమైన ఆయన ఇటీవల మళ్లీ ఆస్పత్రి పాలయ్యారు. ఫిష్ వెంకట్‌కి రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని, వెంటనే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయకపోతే ప్రాణాపాయమని డాక్టర్లు అంటున్నారని ఆయన కూతురు చెబుతున్నారు. ఆపరేషన్‌కి కనీసం రూ.50లక్షల వరకు అవుతుందని.. దాతలు ఎవరైనా సాయం చేయాలని ఆమె వేడుకుంటున్నారు.

తాజాగా ఫిష్ వెంకట్‌కి సాయం చేసేందుకు ఓ హీరో ముందుకు వచ్చారు. ' జెట్టి ' అనే సినిమా ద్వారా హీరోగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మానినేని కృష్ణ 100 అనే స్వచ్ఛంద సంస్థని స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఫిష్ వెంకట్ పరిస్థితి తెలుసుకున్న ఆయన ఆస్పత్రికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. అంతేకాకుండా వైద్య ఖర్చుల నిమిత్తం 2లక్షల రూపాయలను ఫిష్ వెంకట్ కూతురు స్రవంతికి అందజేశారు. ఈ సందర్భంగా మానినేని కృష్ణ మాట్లాడుతూ... తమ సంస్థ చేపడుతున్న కార్యక్రమాల్లో ఒకటైన 'పునరపి' (అవయవ దాన అవగాహన) తమ ఆశయం కాదని.. అవసరంలో ఉన్నవారికి జీవితం ఇవ్వాలన్న సంకల్పమని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అవయవ దానం గురించి తెలుసుకోవాలని సూచించారు. మనం తీసుకునే ఒక నిర్ణయం మరో జీవితాన్ని కాపాడుతుందన్నారు.



# ట్రోలింగ్

'కన్నప్ప' సినిమాలో శివుడి పాత్రలో నటించిన అక్షయ్ కుమార్ డైలాగులు చెప్పేటప్పుడు టెలీ ప్రాంప్టర్ వాడినట్లు వీడియోలు వెలుగులోకి వచ్చాయి. నేరుగా కెమెరా చూసే బదులు కళ్లు పక్కకు తిప్పుతూ మాట్లాడడం నెటిజన్లకు అనుమానం కలిగించింది. దీన్ని ఆధారంగా చేసుకుని "పవిత్రమైన శివుడి పాత్రలో నటిస్తూ డైలాగులు కూడా నేర్చుకోలేదా?" అంటూ ట్రోల్స్ వెల్లువెత్తుతున్నాయి. అక్షయ్ మొదట ఈ పాత్రకు ఒప్పుకోకపోయినా, మంచు విష్ణు కోరగా అంగీకరించారని గతంలో చెప్పారు.

మంచు విష్ణు స్వీయ నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్షన్లో తెరకెక్కిన ' కన్నప్ప ' చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా మారిన సంగతి తెలిసిందే. తొలిరోజు మంచి టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం మూడు రోజులకే చేతులెత్తేసి ఢీలా పడిపోయింది. ప్రభాస్, అక్షయ్ కుమార్ , మోహన్‌లాల్, శరత్‌కుమార్, కాజల్ అగర్వాల్, మధుబాల వంటి స్టార్లు నటించినా 'కన్నప్ప'ని కాపాడలేకపోయారు. వచ్చిన ఆ కలెక్షన్లు అయినా ప్రభాస్‌ని చూసే అని ఎవరిని అడిగినా చెబుతారు. రిలీజ్‌కి ముందు ప్రమోషన్ గట్టిగా చేసిన మంచు విష్ణు ఫస్ట్ వీకెండ్ తర్వాత కలెక్షన్లు చూసి ఇక పట్టించుకోవడం మానేశారు.

తాజాగా 'కన్నప్ప'కి సంబంధించి ఓ న్యూస్ వైరల్‌గా మారింది. అది కూడా శివుడి పాత్రలో నటించిన అక్షయ్ కుమార్ గురించి. ఈ మూవీలో శివుడిగా నటించమని అడిగితే అక్షయ్ కుమార్ ముందుగా ఒప్పుకోలేదని.. కానీ మీరే ఆ క్యారెక్టర్ చేసి తీరాలని బ్రతిమాలితే అంగీకరించారని మంచు విష్ణు పలు ఇంటర్వ్యూల్లో చెప్పిన సంగతి తెలిసిందే. బాలీవుడ్‌లో ఎంతో క్రేజ్ ఉన్న అక్షయ్.. తొలిసారి తెలుగు సినిమాలో నటిస్తున్నారంటే కాస్త ఆసక్తి ఏర్పడింది. ఎలాంటి పాత్రలో అయినా ఒదిగిపోవడం, జయాపజయాలను పట్టించుకోకుండా సినిమాలు చేసుకుంటూ పోవడం ఆయన నైజం. అయితే ఇన్ని సినిమాలు చేసిన అక్షయ్ కుమార్ 'కన్నప్ప' సినిమాలో చేసిన మోసం ఇప్పుడు బయటకు వచ్చింది.

'కన్నప్ప' సినిమా కోసం అక్షయ్ కుమార్ రెండుసార్లు రిజెక్ట్ చేసినా మంచు విష్ణు పట్టుబట్టి మరీ ఓకే చేయించారు. దీంతో అయిష్టంగానే ఈ పాత్రని చేసిన ఆయన డైలాగులను ప్రాంప్టర్‌లో చూసి చెప్పారట. 'కన్నప్ప' వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతుండటంతో నెటిజన్లు ఈ విషయాన్ని పసిగట్టి ట్రోల్ చేస్తున్నారు. యాక్టర్లు డైలాగులు చెప్పేటప్పుడు నేరుగా కెమెరాని చూస్తారని, కానీ అక్షయ్ కుమార్ మాత్రం డైలాగులు చెబుతున్నప్పుడు కళ్లు పక్కకు తిప్పడం స్పష్టంగా కనిపిస్తోందని, దాన్ని బట్టి ఆయన టెలీ ప్రాంప్టర్ చూసి డైలాగులు చెబుతున్నారని కామెంట్లు చేస్తున్నారు. పవిత్రమైన శివుడి పాత్రలో నటిస్తూ కనీసం డైలాగులు నేర్చుకోలేదా... ఈ విషయాన్ని మేకర్స్ కూడా ఎందుకు పట్టించుకోలేదని నెటిజన్లు నిలదీస్తున్నారు. అక్షయ్ కుమార్ కళ్లు అటూ ఇటూ తిప్పుతున్నప్పుడు కెమెరామెన్ కూడా గమనించలేదా? అని ట్రోల్ చేస్తున్నారు. అయితే కొందరు మాత్రం ఇదంతా నిజం కాదని.. 'కన్నప్ప'ని కావాలని కొందరు టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు.



# 'వీరమల్లు'తో జ్యోతి కృష్ణ ఫ్యామిలీ..

హరి హర వీరమల్లు కోసం జ్యోతి కృష్ణ ఎంతగా కష్టపడ్డారో అందరికీ తెలిసిందే. పవన్ కళ్యాణ్ హీరోగా ఏ ఎం రత్నం నిర్మాతగా క్రిష్ ఈ ప్రాజెక్ట్‌ని మొదలు పెట్టారు. కానీ జ్యోతి కృష్ణ ఈ ప్రాజెక్ట్‌ని హ్యాండిల్ చేయాల్సి వచ్చింది. కథ, కథనం అంతా మార్చి, తన విజన్‌ను తోడు చేసి హరి హర వీరమల్లుని భారీ స్థాయిలో తెరకెక్కించారు. ట్రైలర్ తరువాత వీరమల్లు మీద అందరికీ ఓ నమ్మకం ఏర్పడింది. వీరమల్లు కథ ఇదే అంటూ రకరకాలుగా ఊహించేసుకుం టున్నారు. 'నా హృదయంలో ఎప్పటికీ నిల్చిపోయే క్షణం, చిత్రమిది.. కేవలం వృత్తిపరమైన జ్ఞాపకం మాత్రమే కాదు, ఇది జీవితకాలంలో ఒక అందమైన, అద్భుతమైన క్షణం.. మన గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి పక్కన ఇలా హరిహరవీరమల్లు దర్శకుడిగా నిలబడటం ఇప్పటికీ నమ్మశక్యంగా అనిపించడం లేదు ... అది ఇప్పటికీ అవాస్తవంగా అనిపిస్తుంది. నాకు అన్ని రకాలుగా స్ఫూర్తిని ఇచ్చే వ్యక్తి పక్కన ఇలా నిలబడటం నా కుటుంబం ఇలా నాతో ఉంది, నా కుమార్తె అహానా కూడా ఇక్కడే ఉంది. ఈ రోజు ఆమె మొదటి పుట్టినరోజు.. ఆ రోజు మరిచిపోలేని జ్ఞాపకం.. కొన్ని ఫోటోలు కథలుగా మారుతాయి. ఇది నాకు ఒక వరంలా మారింది.. ఇలాంటి క్షణాలకు ఇచ్చిన పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను' అని అన్నారు. వీరమల్లు సినిమా నుంచి ప్రస్తుతం వస్తున్న ప్రతీ కంటెంట్ అంచనాల్ని పెంచుతున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా వదిలిన వీరమల్లు టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. వీరమల్లు సినిమా కోసం ఫ్యాన్స్ ఇప్పుడు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. పాన్ ఇండియాకు సరిపడా కంటెంట్ ఉందని, యాక్షన్ సీక్వెన్స్ అదిరిపోయాయ్ అని, బీజీఎం కూడా సూపర్బ్‌గా ఉందని ట్రైలర్ చూసిన ప్రతీ ఒక్కరూ కాంప్లిమెంట్స్ ఇచ్చిన సంగతి తెలిసిందే.



# క్లారిటీ ఇచ్చిన నయనతార

విడాకుల ప్రచారంపై లేడీ సూపర్‌స్టార్ నయనతార క్లారిటీ ఇచ్చింది. తాజాగా భర్త విఘ్నేష్‌పై పడుకున్న ఫోటోని షేర్ చేస్తూ "మా గురించి పిచ్చి వార్తలు రాస్తే మా రియాక్షన్ ఇదే" అని నయనతార పోస్ట్ చేయడంతో విడాకుల వార్తలకి చెక్ పడినట్లయింది. నయనతార ప్రస్తుతం తెలుగులో చిరంజీవి, అనిల్ రావిపూడి చిత్రంలో నటిస్తోంది. 40 ఏళ్ల వయసులోనూ వరుస చిత్రాలతో దూకుడు మీదుంది లేడీ సూపర్‌స్టార్ నయనతార . తెలుగులో ప్రస్తుతం చిరంజీవి-అనిల్ రావిపూడి చిత్రంలో నటిస్తోన్న నయనతార తమిళం, కన్నడ, మలయాళ చిత్రాలతో బిజీగా ఉంది. గతంలో ఎంతోమందితో ప్రేమాయణాలు నడిపిన నయన్.. ఆ తర్వాత విఘ్నేశ్ శివన్‌ని పెళ్లాడి సరోగసీ విధానంలో కవల పిల్లలకు జన్మనిచ్చింది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా భర్త, పిల్లలతో తరుచూ వెకేషన్స్‌కి వెళ్తూ ఎంజాయ్ చేస్తుంటుంది. అయితే ఇటీవల భర్త తీరుతో నయనతార విసిగిపోయిందని, వీరిద్దరు విడాకులు తీసుకోబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. నయనతార చేసిన పోస్ట్ దీనికంతటికీ కారణమైంది. 'తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు పెళ్లి అనేది పెద్ద మిస్టేక్. నీ భర్త చేసే పనులకు నువ్వు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే పురుషులు సాధారణంగా మెచ్యూర్ కాదు. నన్ను ఒంటరిగా వదిలేయండి. నేను ఆల్రెడీ చాలా మీవల్ల ఫేస్ చేశా' నయనతార ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది. ఆ పోస్ట్ నిమిషాల్లో వైరల్



కాగా కాసేపటికే ఆమె డిలీట్ చేసేసింది. అప్పటికే స్క్రీన్ షాట్‌ల రూపంలో ఆ పోస్ట్ వైరల్ కాగా.. నయనతార, విఘ్నేష్ శివన్‌ల మధ్య విభేదాలు తలెత్తాయని, త్వరలోనే విడాకులు తీసుకోబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారం అంతటికీ ఒకే ఒక్క ఫోటోతో చెక్ పెట్టేసింది లేడీ సూపర్‌స్టార్. విఘ్నేష్ శివన్ నేలపై పడుకుని ఉండగా ఆయనపై ఎక్కి పడుకున్న ఫోటోని షేర్ చేసిన నయనతార.. 'మా గురించి కొన్ని పిచ్చి వార్తలు రాస్తున్నప్పుడు మా రియాక్షన్ ఇలాగే ఉంటుంది' నయనతార చేసిన పోస్టుతో విడాకుల ప్రచారం అంతా ఫేక్ అని క్లారిటీ వచ్చేసింది. తాము ఎంతో అన్యోన్యంగా ఉన్నామని, ఎవరెన్ని ప్రచారాలు చేసినా కలిసే ఉంటామని స్పష్టత ఇచ్చింది. నయనతార చేతిలో ప్రస్తుతం పది సినిమాలు ఉన్నాయంటేనే ఆమె రేంజ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తెలుగులో అనిల్ రావిపూడి మెగాస్టార్ చిరంజీవి మూవీలో నటిస్తోన్న ఆమె ఈ చిత్రానికి గాను ఏకంగా రూ.18 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు టాక్.

# 'నాకూ చాలా బుల్లెట్లు తగిలాయి..



'ఒక నారి వంద తుపాకులు'.. యాంకర్ ఉదయభానును ఉద్దేశించి దర్శకుడు మచ్చ రవి ఈ మాట అన్నప్పుడు.. 'నాకూ చాలా బుల్లెట్లు తగిలాయి.. అది ఎవరికీ తెలియదు' అని అన్నది యాంకర్ ఉదయభాను. ఈ సందర్భంలో ఇండస్ట్రీలో ఉన్న యాంకర్ల సిండికేట్ గురించి హాట్ కామెంట్స్ చేసింది. సుహాస్ హీరోగా నటించిన.. 'ఓ భామ అయ్యో రామ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో యాంకర్ ఉదయభాను చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

పోటీ ప్రపంచంలో పోటీ పడని రంగం అంటూ ఏమీ లేదు. ముఖ్యంగా క్రియేటివ్ అండ్ ఎంటర్ టైన్మెంట్ ఫీల్డ్‌లో కూడా ఎవరు ముందుంటే వాళ్లదే పైచేయి. మా బాబులు గొప్పోళ్లు.. మాకు దండాలు పెట్టండి.. భజనలు చేయండి అంటే దొబ్బుడం లేదు. అలాగే నేను అంత సీనియర్ ఇంత సీనియర్‌ని.. నాకు అంత బ్యాగ్రౌండ్ ఉందీ.. ఇంత బ్యాగ్రౌండ్ ఉంది అని అంటే.. నీ గ్రౌండ్‌లో నువ్వే ఆడుకో.. మేం దూసుకుని పోతాం అని ముందుకెళ్లిపోతున్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లో పోటీ ఉన్నట్టే యాంకరింగ్‌లో బీభత్సమైన పోటీ వచ్చేసింది. ఒకప్పుడు ఏదైనా ఆడియో ఈవెంట్ జరిగినా.. సినిమా ఫంక్షన్ జరిగినా.. మరే ఇతర టీవీ షో అయినా ఎక్కువగా వినిపించే పేరు యాంకర్ ఉదయభాను . అబ్బబ్బా వన్స్ మోర్ ప్లీజ్.. ప్లీజ్ వన్స్ మోర్ అంటూ అంటూ డాన్స్ బేబీ డాన్స్‌ని అల్లాడించాలన్నా.. సాహసం చేయరా డింబకా అంటూ జనంలోకి వచ్చి ఆటాడించాలన్నా ఆమె తరువాతే ఇంకెవరైనా. ఇక చిన్ని చిన్న సినిమా ఈవెంట్లు, ప్రెస్ మీట్‌లలో ఈ మధ్య యాంకర్ స్రవంతి పేరు గట్టిగా వినిపిస్తుంది. ఆమె యాంకర్ సుమలా మాట్లాడకపోయినా.. గ్లామర్ షోతో వచ్చిన వాళ్లని ఆకట్టుకుంటోంది కాబట్టి.. ఆమెకి డిమాండ్ బాగానే పెరిగింది. ఇక ఆమెతో పాటు.. మరికొంతమంది యాంకర్లు అక్కడక్కడా కనిపిస్తుంటారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,